


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం | 1 ఏప్రిల్ 2024 | విజయవాడ




సంపుటి 17 | సంచిక 156

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ సప్తమి సా.4.38, మూల రా.7.09 వర్జ్యం సా.5.33 నుంచి 7.09 వరకు తిరిగి తె.4.33 నుంచి
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం సా.4.32 నుంచి 5.22 వరకు

## కచ్చతీవు ద్వీపం..
# శ్రీలంకకు ఇచ్చేసారు



6లో

- కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ విమర్శలు
- దేశ సమగ్రత, సమైక్యత, ప్రయోజనాలను కాంగ్రెస్ పార్టీ బలహీన పరిచింది
- ఆర్టీఐలో వెలుగులోకి కాంగ్రెస్ పార్టీ మొండి నిర్ణయం
- కచ్చతీవు ద్వీపంపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకని నిలదీత

ప్రధానమంత్రి నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కచ్చతీవు ద్వీపం విషయంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని మోదీ ఎండగట్టారు. 1970లో కాంగ్రెస్ పార్టీ కచ్చతీవు ద్వీపాన్ని పొరుగు దేశం శ్రీలంకకు నిర్మొహమాటంగా ఇచ్చేయాలని కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంపై మండిపడ్డారు.

అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ.. దేశ సమగ్రత, సమైక్యత, ప్రయోజనాలను కాంగ్రెస్ పార్టీ బలహీన పరుస్తూ వచ్చిందని ఎక్స్‌వేదికగా ధ్వజమెత్తారు. 1974లో కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకు మొండివైఖరితో వదిలేసిన విషయానికి సంబంధించిన ఓ ఆర్టీఐ నివేదికపై ప్రధాని మోదీ ఆదివారం స్పందించారు.

## అద్వానీ ఇంటికి నడిచి వెళ్లిన
# భారతరత్న



6లో

**ఇంటికి వెళ్లి అందించిన రాష్ట్రపతి ముర్ము..**

బీజేపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ పీఎం ఎల్ కే అద్వానీకి భారత రత్న అవార్డును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రదానం చేశారు. ఆయన ఇంటికి వెళ్లి ఈ పురస్కారం అందించారు.

ఎల్కే అద్వాణీ 1927 నవంబర్ 8న కరాచీలో జన్మించారు. ఆయన 14 ఏళ్ల వయస్సులో ఆర్ఎస్ఎస్లో చేరారు. 20 ఏళ్ల వయస్సులో ఆర్ఎస్ఎస్ కరాచీ వింగ్ కార్యదర్శిగా వ్యవహరించారు. ప్రస్తుతం పాకిస్థాన్లో ఉన్న హైదరాబాద్ డీజీ నేషనల్ కాలేజీలో లా విద్యను అభ్యసించారు.

## ఈ మోసం ఎన్నాళ్లు?



3లో

- వ్యవస్థ ఎవరి కొమ్ము కాస్తోంది
- సామాజిక న్యాయం ఎందుకు అమలు చేస్తలేరు
- పాలకుల నిర్లక్ష్యం వల్ల రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బ తింటోంది
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

## కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, కావ్య



7లో

- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పాల్గొన్న పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ
- త్వరలో పార్టీలో చేరనున్న రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు

## అన్నదాతకు అండగా ఉంటా

- రైతన్నతో ముఖాముఖి కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- అధైర్య పడొద్దు అంటూ హితవు



3లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఆ నాలుగు సీట్లపై పీఠముడి


- హస్తినకు రేవంత్ రెడ్డి
- చివరి అంకానికి అభ్యర్థుల ఎంపిక కసరత్తు
- సీఎంకు ఇబ్బందిగా పరిణమిచ్చిన ఖమ్మం సీటు వ్యవహారం



3లో

లోక్ సభ అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్ కు సంక్లిష్టంగా మారింది. కాంగ్రెస్ తెలంగాణకు సంబంధించి 17 స్థానాలకు 13 నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించింది. మరో నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ కు స్థానాల్లో అభ్యర్థులను ఎంపిక చేయాలి. దీని కోసం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షీ ఆదివారం ఢిల్లీ వెళ్లారు.ఆదివారం సాయంత్రం మిగిలిన 4 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందనీ తొలుత కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ సస్పెన్స్ ఇంకా కొనసాగుతోంది.

## నవరత్నాల పేరుతో
# నవ మోసాలు



2లో

- టీడీపీకి ఏకపక్ష ఓటుతో వైసీపీని ఇంటికి సాగనంపాలి
- ఒంగోలు పుష్పాకు మీరు ఓటు వేస్తారా?
- మోసం చేసేవాళ్లను కాదు... ప్రజాసేవ చేసి జీవితాలు మార్చేవారినే ఎన్నుకోండి
- జగన్ నాసిరకం మద్యం తాగి అనేకమంది అనారోగ్యంపాలు
- అధికారంలోకి రాగానే మార్కాపురం కేంద్రంగా జిల్లా చేస్తా
- మార్కాపురం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు

## అంతా ఇంతే!




మీరు నమ్మినవాళ్లందరూ మిమ్మల్ని ఫూల్స్ చేస్తున్నారు సార్

## రాక్షస పాలనను
# తరిమికొట్టడమే లక్ష్యం



2లో

- రాబోయేది కూటమి ప్రభుత్వమే.. భారీ మెజార్టీ సీట్లు గెలవబోతున్నాం
- పిఠాపురం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమన్వయ సమావేశంలో ప్రసంగించిన పవన్ కళ్యాణ్

## మైనింగ్ దోపిడీపైనే
# తొలి విచారణ

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక గత అయిదేళ్లుగా జె-గ్యాంగ్ యథేచ్ఛగా సాగించిన మైనింగ్ దోపిడీపైనే మొట్టమొదటగా విచారణ జరుపుతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.



2లో

- 5ఏళ్లలో అన్ని పాలనా వ్యవస్థలను జగన్ ధ్వంసం చేశారు
- వాలంటీర్ వ్యవస్థ సేవలను సమర్ధవంతంగా వినియోగిస్తాం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారా లోకేష్

# రాష్ట్రంలో రాక్షస పాలన



2లో

ముఖ్యమంత్రి వైయస్ జగన్పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిప్పులు చెరిగారు. ఆదివారం విజయవాడలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజందరు ఈ ప్రభుత్వ బాధితులేనన్నారు.

- వైసీపీ రాక్షస పాలనలో ప్రజలంతా బాధితులే
- ఈ సీఎంను కొనసాగించడం అవసరమా?
- సచివాలయాన్ని తనఖా పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారు
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా రూ.2 లక్షల రుణ భారం
- నాణ్యత లేని మద్యం వల్లే లక్షలాది మంది ఆస్పత్రుల పాలు
- ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



## మైనింగ్ దోపిడీపైనే తొలి విచారణ

గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక గత అయిదేళ్లుగా జె-గ్యాంగ్ యథేచ్ఛగా సాగించిన మైనింగ్ దోపిడీపైనే మొట్టమొదటగా విచారణ జరుపుతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి రూరల్ కుంచనపల్లి అన్నపూర్ణ రెసిడెన్సీ వాసులతో యువనేత ఆదివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అయిదేళ్ల జగన్ పాలనలో జ్యుడీషియరీ తప్ప అన్ని పాలనా వ్యవస్థలను ధ్వంసం చేశారు, ముఖ్యంగా మైనింగ్ శాఖలో లేనివి ఉన్నట్లుగా చూపి భారీఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు, ఎన్ జిటి ఆదేశాలను సైతం బేఖాతరు చేసి సహజవనరులను విచ్చలవిడిగా దోచుకున్నారు. వీటన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సరళతరమైన ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణరంగానికి గత వైభవం తెస్తాం. విశాఖలో రుషికొండ, ఉండవల్లిలో సహజసిద్ధమైన కొండలను పిండిచేసి సొమ్ముచేసుకున్నారు. మూడు రాజధానుల పేరుతో నాటకమాడిన జగన్ అయిదేళ్లుగా ఏ ఒక్క ప్రాంతంలో ఒక్క ఇటుకవేసిన పాపాన పోలేదు. ఆయన మాత్రం 500 కోట్లతో విశాఖలో ప్యాలెస్ కట్టుకున్నాడు. జగన్ సర్కారు అరాచకాన్ని ప్రశ్నిస్తున్నందుకు మాపై తప్పుడు కేసులు బనాయించారు. ఇటీవల విజయసాయిరెడ్డి మాట్లాడుతూ... 2024 ఎన్నికల తర్వాత చంద్రబాబుపై మరో 11 కేసులు పెడతామని అంటున్నారు. బాంబులకే భయపడిన కుటుంబం మాది, మీ తప్పుడు కేసులకు భయపడతామా? చంద్రబాబు గారికి రాష్ట్ర అభివృద్ధిపై తప్ప డబ్బు సంపాదనపై ధ్యాస లేదు. అలా ఉండి ఉంటే హైటెక్ సిటీ నిర్మాణానికి ముందు వెయ్యి ఎకరాలు, అమరావతి రాజధానిగా ప్రకటించే ముందు 500 ఎకరాలు కొనేసి ఉండేవారు. అభివృద్ధి, సంక్షేమాలను జోడెడ్ల బండిలా నడిపించాలన్నది టిడిపి సిద్ధాంతం. ఒక్క కియా పరిశ్రమతో అనంతపురం జిల్లా ప్రజల తలసరి ఆదాయం 30వేలు పెరిగింది. కియా వల్ల 50వేలమందికి ఉద్యోగావకాశాలు లభించాయి, రాబోయే రోజుల్లో అలాంటివి వంద తెచ్చి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో పరుగులు తీయిస్తాం.

# నవరత్నాల పేరుతో నవ మోసాలు

- టీడీపీకి ఏకపక్ష ఓటుతో వైసీపీని ఇంటికి సాగనంపాలి
- ఒంగోలు పుష్పాకు మీరు ఓటు వేస్తారా?
- మోసం చేసేవాళ్లను కాదు... ప్రజాసేవ చేసి జీవితాలు మార్చేవారినే ఎన్నుకోండి
- జగన్ నాసిరకం మద్యం తాగి అనేకమంది అనారోగ్యంపాలు
- అధికారంలోకి రాగానే మార్కాపురం కేంద్రంగా జిల్లా చేస్తా
- పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించిన జగన్ ను ఏమనాలి.?
- గోదావరి నీళ్లు సాగర్ కాల్వకు మళ్లిస్తే కరవే ఉండదు
- గల్లాలో డబ్బులు లేక పెన్షన్ ఇవ్వలేదు...నెపం మాపై నెడతావా.?
- జగన్ పాలనలో రాష్ట్ర దుస్థితిపై ప్రతి చోటా చర్చించాలి
- మార్కాపురం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపు



మార్కాపురం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : మీ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ఎన్డీయే ప్రభుత్వం రావాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాగళం సభలకు వస్తున్న స్పందన చూస్తుంటే ఈ ఎన్నికల్లో వైసీపీ చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ప్రతి రోజు బటన్ నొక్కా..బటన్ నొక్కా అని జగన్ చెబుతున్నారు. బటన్ నొక్కింది ఎంత..ప్రజాధనం బొక్కింది ఎంత? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ అరాచకాలపై ప్రజలంతా చర్చించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మేలు చేసే పార్టీ ఏదో..నష్టం చేసే పార్టీ ఏదో బేరీజు వేయాలని కోరారు.

**మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా :** ఎక్కువ పేదరికం ఉండే డివిజన్ మార్కాపురం. మార్కాపురానికి నీరు ఇవ్వాలనే వెలిగొండకు భూమిపూజ చేశా. మేం ఉంటే 2020కే ఈ ప్రాంతానికి సాగునీరు వచ్చేది. వెలిగొండ పూర్తయితే 15లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చేది. వెలిగొండలో పెండింగ్లో ఉన్న 20శాతం పనులు పూర్తి చేయలేకపోయారు. వెలిగొండ భూ నిర్వాసితులకు పరిహారం ఇచ్చారా? పూర్తి కాకుండానే ఆ ప్రాజెక్టును జగన్ ప్రారంభించారు. మేం అధికారంలోకి వచ్చాక పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తాం. రామాయపట్నం పోర్టుకు అన్ని అనుమతులు తెచ్చాం. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పోర్టు పనులు ఆగిపోయాయన్నారు.

**రూ.13లక్షల కోట్ల అప్పు ఎవరు కడతారు? :** మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. సంక్షేమ పథకాలను 1983లోనే ఎన్టీఆర్ ప్రారంభించారు. జగన్ నవరత్నాల పేరుతో నవ మోసాలు చేశారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇచ్చి రూ.100 దోచుకున్న జలగ ఈ ముఖ్యమంత్రి. సంపద సృష్టిస్తాం, ఆదాయం పెంచుతాం. పెంచిన ఆదాయాన్ని పేదలకు పంచుతామని హామీ ఇస్తున్నా. అప్పులు తెచ్చే ముఖ్యమంత్రి కావాలా? సంపద సృష్టించే ముఖ్యమంత్రి కావాలా? రూ.13లక్షల కోట్ల అప్పు సాక్షి పత్రిక, భారతి సిమెంటు కడతాయా?.. ప్రజలే కట్టాలి. కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పారు. ఎన్నికల తర్వాత కేంద్రం వద్ద మెడలు దించారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానన్నా. చేశారా? ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారు ఇచ్చారా? వారంలో సీపీఎస్ రద్దు అన్నారు.. చేశారా? అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**బటన్ నొక్కింది ఎంత.. ప్రజాధనం బొక్కింది ఎంత? :** ఇప్పటి వరకు 15 సభలు పెడితే ప్రజల్లో విపరీతంగా స్పందన వచ్చింది. ఎన్డీఏ గెలుపు ఖాయమయ్యింది. వైసీపీ చిత్తుచిత్తుగా ఓడిపోతుంది. 5 ఏళ్ల శ్రమకు, కష్టానికి మే 13 నుంచి చెక్ పెట్టబోతున్నాం. ప్రతి చోట ప్రజలు చర్చ చేయాలి. మీ పిల్లల భవిష్యత్ ను నా మీద నమ్మకం వదిలిపెడుతున్నారు. ఏడు, ఎనిమిదోవ తరగతి చదవే పిల్లల్లోను ఉత్సాహం ఉంది. బటన్ నొక్కా అని జగన్ రెడ్డి ప్రతి రోజూ రాగం పాడుతున్నారు. బటన్ నొక్కింది ఎంత? జనం దగ్గర బొక్కింది ఎంత? జగన్ నొక్కింది ఎంతో సమాధానం చెప్పే ధైర్యం ఉందా?. ఒంగోలులో కొండేపి తప్పా అన్నింటిలోను జగన్ ను గెలిపించినా ఒక్క పని అయినా చేశారా?. ఈ ప్రాంతంలో నీళ్లుంటే బంగారం పండించే రైతులున్నారు? నాడు సమైక్యాంధ్రలో నీళ్లు కావాలని మీరు నన్ను అడిగితే వెలుగొండకు శంకుస్థాపన చేశాను. మళ్లీ దానిని నిర్వీర్యం చేశారు, కోర్టు లిటిగేషన్ లో పెట్టారు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలన్నింటిని పరిష్కారం చేసి పనులు ముమ్మరం చేశాను. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2020 నాటికే నీళ్లు వచ్చి ఉండేవి. గోదావరి నీళ్లు నాగార్జున సాగర్ కు తెచ్చి నదుల అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లు అందించాలి. జగన్ పాదయాత్రలో నెత్తి మీద చెయ్యి పెట్టి నిమిరాడు, ముద్దులు పెట్టడంతో ఐస్ అయ్యారు. ఇప్పుడు 5 ఏళ్లల్లో గుద్దులే గుద్దులు, బాదుడే బాదుడు, కేసులే కేసులు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయ్యి ఉంటే 15 లక్షల మందికి తాగు నీరు, 4 లక్షల ఎకరాలకు సాగు నీరు అందే ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తే డబ్బులకి కక్కుర్తితో కాంట్రాక్టర్ ను మార్చి నాశనం చేశారు. 80 శాతం టీడీపీ పూర్తి చేస్తే 20 శాతం పూర్తి చేయలేని దద్దమ్మ మూడు రాజధానులు కడతానంటున్నాడు. వెలిగొండను పూర్తి చేశాకే ఓట్లు అడుగుతానన్నాడు. రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదు. మొన్న పరదాల చాటున వచ్చి రిబ్బన్ కట్ చేసి పారిపోయాడు. పూర్తి చేయని ప్రాజెక్టుకు బుద్దున్నోడు ఎవడైనా ప్రారంభోత్సవం చేస్తారా? కాని జగన్ చేశాడు. దేవుడి స్క్రిప్ట్ వెలిగొండను ప్రారంభించింది, పూర్తిచేసింది, నీళ్లు ఇవ్వబోయేది నేనే. పోలవరం 72 శాతం పనులు పూర్తి చేస్తే జగన్ రెడ్డి గుత్తేదారుడిని మార్చి నాశనం చేశారు. మార్కాపురాన్ని కొత్త జిల్లాగా తీసుకువస్తాను. రామాయపట్నం పోర్టు కోసం అన్ని పనులు పూర్తి చేశాను. జగన్ రెడ్డి వచ్చాక టెండర్లు రద్దు చేసి డబ్బుల కోసం లాలూచీ పడి రివర్స్ టెండర్ కు పాల్పడ్డారు. ఇండోనేషియా నుంచి ఏషియా పల్స్ ఫ్యాక్టరీని రూ.25వేల కోట్ల పెట్టుబడితో తెస్తే పారిపోయేలా చేశారు. నీళ్లు తీసుకువచ్చి, జిల్లాను రాజధానిగా చేసి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం. సంక్షేమం పేరుతో ఒట్టి బటన్ నొక్కుతున్నారు. 2014-19లో సంక్షేమానికి పెద్ద పీట వేసింది టీడీపీ. సంక్షేమం అంటే గుర్తుకు వచ్చేది ఎన్టీఆర్. 1983లో రూ.2 కిలో బియ్యం, రూ.50 కరెంట్ చార్జీలు, పక్కా ఇళ్లు, వంటి పథకాలకు శ్రీకారం చుట్టింది ఆయనే. 2014-19లో సంక్షేమానికి 19 శాతం ఖర్చు పెడితే జగన్ ఖర్చు పెట్టింది 15.6 శాతం మాత్రమే. అన్న క్యాంటీన్ పెడితే రద్దు చేశారు, చంద్రన్న బీమాను సైతం రద్దు చేశారు. విదేశ విద్య, పండుగ కానుక, రంజాన్ తోఫా వంటి 100 సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చిన పార్టీ టీడీపీ. నవరత్నాల పేరుతో నవమోసాలు చేశారు. మద్యపాన నిషేదం ఎందుకు చేయలేదు?. బటన్ నొక్కుడు వలన 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెరిగాయి. రూ.200 కరెంట్ బిల్లు రూ.1000 పెంచావు. నీ బటన్ నొక్కుడు వలనే పెట్రోల్, డీజీల్, సేల్స్ టాక్స్, ఆస్తిపన్ను, ఆర్టీసీ ఛార్జీలు పెరిగాయి. చెత్త పన్ను వేశాడు. జాబ్ క్యాలెండర్ బటన్ ఎందుకు నొక్కలేదు. జాబు రావాలంటే బాబు రావాలి. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలంటే బాబు రావాలి. రూ.13 లక్షల కోట్ల అప్పు సాక్షి పేపర్, భారతీ కడుతుందా? . రూ.60 మద్యం నేడు రూ.200 కి పెరిగింది. ఒక క్వార్టర్ కు రూ.140 అంటే రెండు క్వార్టర్లు రూ. 280 ఎవరి జేబులోకి వెళుతున్నాయి. నాశిరకం మద్యంతో ప్రజలు ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. దురాశాపరుడు ప్రజల జీవితాలతో ఆడుకొని ఆడబిడ్డల తాళిబొట్లు తెంచుతున్నాడు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదా తెస్తానని చెప్పి తానే మెడలు దించాడు. 5 ఏళ్లల్లో కేంద్రం నుంచి ఒక్క రూపాయి తీసుకురాలేకపోయారు. వ్యక్తిగత కేసులు తప్పా జగన్ రెడ్డికి ఏమీ పట్టదు. మద్యనిషేధం చేస్తే ఓట్లు అడుగుతానన్నాడు. మద్యం మీద రూ.25వేల కోట్లు అప్పు తెచ్చారు.

## రాక్షస పాలనను తరిమికొట్టడమే లక్ష్యం



పిఠాపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : మూడు పార్టీల సమన్వయంతో, పొత్తుల మీద ఎన్నికలను ఎదుర్కొవాలంటే సీట్ల కేటాయింపుల్లో ఎన్నో షరతులు, ఎన్నో అలకలు, మరెన్నో సంఘర్షణలు ఉంటాయి. కానీ వైసీపీ రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని బయటపడేయాలనే ఒకే ఒక్క లక్ష్యంతో ఏర్పడిన జనసేన-తెలుగుదేశం-బీజేపీ పార్టీల పొత్తు విషయంలో ఎలాంటి అరమరికలు లేకుండా పొత్తు కుదిరింది. జనసేన పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేయాలి అనే దాని మీద పవన్ కళ్యాణ్ లెక్క వేయలేదు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు బాగుండాలి, వైసీపీ కీచక పాలన నుంచి ప్రజలను బయటపడేయాలనే ఒకే ఒక్క లక్ష్యంతో పొత్తులకు ఎలాంటి షరతులు పెట్టకుండానే ముందుకు వెళ్లాం. రాష్ట్రం కోసం, ప్రజల బాగు కోసం వెనక్కు తగ్గేవాడిని కాదని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. ఆదివారం పిఠాపురంలో జనసేన- తెలుగుదేశం- బీజేపీ నాయకుల ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పిఠాపురం నియోజక వర్గం టిడిపి ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ గారు, కాకినాడ లోక్ సభ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్ బి. కృష్ణంరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పొత్తుల వల్ల మా పార్టీ నాయకులు కూడా చాలా నలిగిపోయారు. చాలా మంది రాజకీయంగా పోటీ చేయలేకపోయామని బాధపడ్డారు. కానీ రాష్ట్రం కోసం మనసుతో స్పందించాను. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు గొప్పగా ఉండాలంటే కచ్చితంగా మూడు పార్టీలు కలిసి రాష్ట్రంలో పాలన సాగించాలని భావించాను. బీజేపీ కేంద్ర పెద్దలు తమకు ఎంపీ స్థానాలు ఎక్కువ కావాలని కోరితే రెండు ఎంపీ స్థానాలకే జనసేన పరిమితమైనా, బీజేపీ పెద్దల మనోభీష్టాన్ని కాదనకుండా ముందుకు వెళ్లాం. అందరినీ కలుపుకొని వెళ్లాలన్నదే నా ఆకాంక్ష అన్నారు.

**80 శాతం మంది పొత్తుకు అంగీకరించారు :** ఒక పార్టీలో విభిన్నమైన వ్యక్తులు, ఆలోచనలు ఉంటాయి. ప్రతి విషయంలోనూ ఏకాభిప్రాయం రాకపోవచ్చు. కానీ ఒక నిర్ణయం తీసుకునే ముందు ఎక్కువ మంది దేనివైపు మొగ్గు చూపుతున్నారో ఆ మార్గంలోనే వెళ్లాల్సి ఉంటుంది. పొత్తు విషయంలో కూడా జనసేన, టీడీపీ పార్టీల్లో మొదటే 70 నుంచి 80 శాతం మంది పొత్తుకు అంగీకరించారు. దీంతోనే పొత్తుకు ముందడుగు పడింది. 2014లో ఎలాంటి షరతులు, డిమాండ్లు లేకుండా అప్పటి తెలుగుదేశం, బీజేపీ పొత్తుకు జనసేన సంపూర్ణంగా మద్దతు తెలిపింది. అప్పటి పరిస్థితుల్లో 10 మందిని ఎన్నికల్లో నిలబెట్టే సత్తా ఉన్నప్పటికీ రాష్ట్ర విభజన అనంతరం సుస్థిరమైన పాలన కోసం సంపూర్ణంగా మద్దతు ఇచ్చాం. ఎలాంటి డిమాండ్లు, పదవులు ఆశించలేదు. ఇప్పుడు 2024లో సైతం జనసేన బలం పెరిగింది అని తెలిసినా గందరగోళం లేకుండా ముందడుగు వేయాలనే తలంపుతో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న లక్ష్యంతోనే పొత్తులకు మనమే చొరవచూపాం. బీజేపీ-టీడీపీ పార్టీల వంటి బలమైన పునాదులు, సమూహాన్ని క్రమశిక్షణతో నడిపించే మెకానిజం జనసేన పార్టీ ఇంకా సంపాదించలేదు. మనకు యువబలం, పోరాడేతత్వం మెండుగా ఉన్నాయి.

# రాష్ట్రంలో రాక్షస పాలన



- వైసీపీ రాక్షస పాలనలో ప్రజలంతా బాధితులే
- ఈ సీఎంను కొనసాగించడం అవసరమా?
- సచివాలయాన్ని తనఖా పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారు
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా రూ.2 లక్షల రుణ భారం
- నాణ్యత లేని మద్యం వల్లే లక్షలాది మంది ఆస్పత్రుల పాలు
- ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైయస్ జగన్పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నిప్పులు చెరిగారు. ఆదివారం విజయవాడలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజందరు ఈ ప్రభుత్వ బాధితులేనన్నారు. ప్రస్తుతం సీఎం వైయస్ జగన్ వేదికల మీదకు వచ్చి నా బీసీలు అంటూ అబద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీసీ అనేది ఆయన పెదాలపై నుంచి వస్తుందే తప్ప సీఎం జగన్ గుండెల్లో నుంచి మాత్రం కాదని వ్యంగ్యంగా అన్నారు. బీసీలపై కనీస సానుభూతి కూడా ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ఈ సీఎంను కొనసాగించడం అవసరమా? అని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా ఈ సీఎం వైయస్ జగన్ అధోగతి పాలు చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై రెండు లక్షల రూపాయిల అప్పు ఉందని ఈ సందర్భంగా పురందేశ్వరి గుర్తు చేశారు. ఇవి చాలక సచివాలయం, రాష్ట్రంలోని గనులను కూడా తనఖా పెడతున్నారని ఆందోళన వ్యక్తం చేశా. అయితే ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టకూడదని ఎక్కడైనా రాజ్యాంగంలో రాశారా? అంటూ వైసీపీ నాయకుడు అడుగుతున్నారని, ఇదేం చోద్యమో అర్థం కావడం లేదన్నారు. ప్రజాధనంతో నిర్మించిన సచివాలయాన్ని తనఖా పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారని,. ప్రభుత్వ పెద్దలను ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. సుపరిపాలన అందిస్తారని ప్రజలు మీకు అధికారం అప్పగించారని.. కానీ అడ్డగోలుగా దోచుకుని ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టమని కాదని ప్రభుత్వ పెద్దలకు హితవు చెప్పారు. ప్రతిపక్ష నేతగా మద్య నియంత్రణ అన్న వారు అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యాన్ని ఏరులై పారిస్తున్నారంటూ మండిపడ్డారు. వైసిపి నాయకుల ధన దాహానికి మహిళలు వితంతువులుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు తండ్రి లేనివారిగా మార్చడమే కాకుండా పేదల బతుకులు సైతం నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యత లేని మద్యం వల్లే లక్షలాది మంది ఆస్పత్రులు పాలైనట్లు అనేక మంది వైద్యులు నిర్ధారించారని గుర్తు చేశారు. ఈ ఛిద్రమైన జీవితాలకు ఎవరు సమాధానం చెబుతారని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం చేసిన మోసాలు, జరిగిన అవినీతిని ప్రజలకు వివరిస్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీజేపీకి చెందిన పలువురు నేతలు హాజరయ్యారు.

**వైసీపీ రాక్షస పాలనలో ప్రజలంతా బాధితులే :** వైసీపీ రాక్షస పాలనలో ప్రజలంతా ప్రభుత్వ బాధితులేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. ఎన్నికల ముంగిట నా బీసీ అంటూ సీఎం జగన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నా బీసీ అనేది జగన్ పెదాలపై తప్ప గుండెల్లో లేదని దుయ్యబట్టారు. బీసీలపై కనీస సానుభూతి లేని ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి కొనసాగడం అవసరమా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపైనా రూ.2 లక్షల రుణ భారం ఉందన్నారు. ఇవన్నీ చాలవన్నట్టుగా సచివాలయం, రాష్ట్రంలో గనులు కూడా తనఖా పెడుతున్నారని విమర్శించారు. పైగా ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టకూడదని రాజ్యాంగంలో ఎక్కడైనా ఉందా? అని ఎదురు ప్రశ్నిస్తున్నారని మండిపడ్డారు. మద్యం నియంత్రణ అని చెప్పి ఏరులై పారించారని ధ్వజమెత్తారు.

## చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపు తథ్యం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన తాను గెలువు తథమని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నుండి రంజిత్ రెడ్డిని అభ్యర్థిని ప్రకటించిన తర్వాత చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని పలు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు సంఘీభావం ప్రకటిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సత్తూరు శిరీష ఆదివారం రంజిత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. సత్తురు శిరీష లాంటి మహిళ నాయకులకు కాంగ్రెస్ పార్టీలో గొప్ప భవిష్యత్తు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఆరు గ్యారెంటీల అమలుతో కాంగ్రెస్ పార్టీ ప్రజల హృదయాలను గెలుచుకుందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 14 సీట్లు గెలుపొంది దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం ఖాయమని అన్నారు.

# మోడీ మరోసారి ప్రధాని ఖాయం

- మల్కాజ్ గిరిలో బిజెపి గెలుపు తథ్యం
- రాష్ట్ర అభివృద్ధికి మోడీ ఎన్నో నిధులు ఇచ్చారు
- దేశం రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బిజెపి గెలవాల్సిందే
- ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మోడీ మరోసారి ప్రధాని కావడం ఖాయమని మల్కాజ్గిరి లో తన గెలువు తథమని మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నాగారంలో ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపిలో భారీ ఎత్తున చేరారు.. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ

రాబోయే కాలంలో ఈ దేశం సుభిక్షంగా ఉండాలంటే, ఈ ప్రజలు శాంతితో వర్ధిల్లాలి అంటే, ఈ దేశం వురోగతించాలంటే రాబోయే కాలంలో నాయకత్వం వహించబోయే పార్టీ బిజెపి అని భావించి, ఈరోజు పార్టీలో జాయిన్ అయినా చంద్ర రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ కూడా నా పదవి ఉంటదా పోతదా ముఖ్యం కాదు మోడీకి మద్దతు ఇవ్వాలి, దేశానికి మద్దతు ఇవ్వాలని వారు ఈరోజు పార్టీలో జాయిన్ అయ్యారు. దారిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కి పోయిన అక్కడ సాధువులు చాలామంది ఉన్నారు, పోయి ఆశీర్వాదం కోసం నిలబడ్డా... వారిచ్చిన ఆశీర్వాదం ఏంటంటే అఖండ మెజారిటీతో గెలవబోతున్నావు అని చెప్పారు.

నేను ఒకటే అడిగినా మీరు సాధువులు, సంతులే మీరు ఆశీర్వాదం ఇచ్చారు కానీ అసలు ఆశీర్వాదం ఇవ్వాల్సింది మల్కాజిగిరి ప్రజలు కదా.. వాళ్ల అభిప్రాయాన్ని, వాళ్లు ఆత్మను మీరు ఎట్లా చెప్తారని అన్నాను. తపోవురుషులం మేము, ఆకాశం నుంచి ఉడిపడ్డ వాళ్ళం కాదు... మల్కాజ్గిరి ప్రజల ఆంతర్యం ఏమిటో చెబుతున్నాం గెలిచేది భారతీయ జనతా పార్టీఏ అని

టీవీలలో తప్పుడు ప్రచారం, దొంగ ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ కి బిజెపికి కొద్దిగానే తేడా ఉంది. బిజెపికి 37-38 శాతం ఉంటే.. కాంగ్రెస్ కి 34-35 శాతం వస్తుంది అని చెప్తున్నారు. ఉదయాన మౌలాలి వెళ్తే అక్కడున్న ప్రజలు ఏ సర్వే సంస్థలకి అందని ఫలితాలు రాబోతున్నాయి అని చెబుతున్నారు. దానికి కారణం ఏంటంటే తెలంగాణలో మొదటి శంఖారావం మోడీ వూరించింది మల్కాజ్గిరి లోనే. మల్కాజ్గిరి ప్రజల అభిమానాన్ని చూసి మోడీ ముగ్ధుడైపోయారు. దేశం మొత్తంలో రెండు పార్లమెంట్ నియోజకవర్గం కలిపి ఎన్ని ఓట్లు ఉంటాయో... అన్ని ఓట్లు కలిగిన ఒకే ఒక్క పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజిగిరి. ఇక్కడ బిజెపి గెలిస్తే 15 అసెంబ్లీ సీట్లు గెలిచినట్లే. ఇక్కడ 70 శాతం మంది బయట నుంచి వచ్చి సెటిల్ అయిన వాళ్లే ఉన్నారు. ప్రపంచ జ్ఞానాన్ని అర్థం చేసుకున్నవాళ్లు, చైతన్యానికి మారుపేరుగా ఉన్నవాళ్లు మల్కాజిగిరి ప్రజలు.మొన్న రేవంత్ రెడ్డి వచ్చి ఈ సీటు నాది అంటున్నాడు. రేవంత్ రెడ్డికి మల్కాజిగిరిలో ఒక ఇల్లు ఉందా వాకిలి ఉందా. నా స్కూల్ కేశవ్ మెమోరియల్ హై స్కూల్ నారాయణగూడ, కాలేజ్ ఆలియా కాలేజ్, నా డిగ్రీ సైఫాబాద్ సైన్స్ కాలేజ్ .. నేను చదివింది ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో. 1992 నుండి నేను ఈ ప్రాంతంలో బిజినెస్ చేశాను. ఏది పడితే అది మాట్లాతే చెల్లదు మిస్టర్ రేవంత్ రెడ్డి. కొడంగల్ లో ఓడిపోతే ఈ మల్కాజిగిరి ప్రజలు కేసీఆర్ ఎన్ని కుట్రలు చేసినప్పటికీ, ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ కొట్లాడేటోడు ఒకడు ఉండాలని, మాట్లాడేటోడు ఉండాలి, ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని చెప్పి నీకు పట్టం కడితే ఎన్నడూ కూడా ఈ నియోజకవర్గ ప్రజల ముఖం చూడలేదు, ఎన్నడూ ఇక్కడ ప్రజల సమస్యలు పట్టించుకోని వాడు, ఇప్పుడు వచ్చి నాది నాది అంటున్నాడు.నీది నిజమైతే ఎందుకు ఇక్కడ ఒక మున్సిపాలిటీని, ఒక ఎమ్మెల్యేని



గెలిపించుకోలేకపోయావ్.

రేవంత్ రెడ్డి దేశానికి స్వతంత్రం తెచ్చా అని చెప్పే నీ పార్టీ, 75 ఏళ్లుగా ఒకే దేశం ఒకే చట్టాన్ని అమలు చేయని దద్దమ్మ పార్టీ మీ పార్టీ. ఒకే దేశం ఒకే చట్టం అమలు చేసిన పార్టీ నా పార్టీ, అమలు చేసిన నాయకుడు నరేంద్ర మోడీ ఈ దేశం సురక్షితంగా ఉండాలంటే, సుభిక్షంగా ఉండాలంటే, బాంబులు మూత లేకుండా ఉండాలంటే మోడీ గారు ఉండాలి.రేపటి వురోగమనం, రేపటి భవిష్యత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో సాధ్యమైతది కాబట్టి మీరంతా కూడా భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించండి. కమలం వువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

## కలవపూడి శివకు క్రిస్టియన్ల మద్దతు



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివకు మైనార్టీలు పూర్తిగా మద్దతు ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కలవపూడి శివ ఆదివారం రోజు నియోజకవర్గంలోని బాపిస్ట్ చర్చిలో ఈస్టర్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ కలవపూడి శివ వ్యక్తిగతంగా మంచి మనిషి అని నాయకుని పరంగా ఆదర్శ నాయకుడని కొనియాడారు. రాబోయే ఎన్నికల్లో కలవపూడి శివ లాంటి నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొందుతే ప్రజానీకానికి మెరుగైన సేవలు అందుతాయని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులందరితోపాటు వారి బంధు మిత్రులను మమేకం చేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలవపూడి శివ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. నిరంతర ప్రజా సేవకుడు అనునిత్యం ప్రతినిత్యం ప్రజల సంక్షేమాన్ని ఆలోచించే నాయకుడు కలవపూడి శివ లాంటి నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొందుతే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలవపూడి శివ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు శివా స్వచ్ఛద సంస్థ సేవా ద్వారా జిల్లాస్థాయిలో ఎన్నో సేవలు అందించాలన తద్వారాన్ని తాను ఉండి నియోజకవర్గం ప్రజలు గుండెల్లో పెట్టుకొని తనను రెండు సార్లు గెలిపించాలన గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో సైతం తనను గెలిపిస్తే ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 1 ఏప్రియల్ 2024

suryaeditpage@gmail.com

## అంతర్మథనం



అంతర్లీనమైన సమస్యలు
చుట్టుముట్టి కల్లోల
పరుస్తున్నప్పుడు
దివారాత్రులు కంటికి
కునుకే రాదు
అంతరంగ లోతుల్ని
వెతకాలనుకున్నప్పుడు
అపసవ్యమైన ఆలోచన
దారుల్ని దాటి
ప్రయాణించాల్సిందే
హృది సంద్రంలో
అంతర్మథనం
జరగాల్సిందే
ఆ అంతర్ఘోషను
అనుభవించాల్సినప్పుడు
కాలం గాయాలతో స్పర్శను
కోల్పోయిన మనసు
భ్రమావరణంలో
తప్పిపోయిన లేడీ పిల్లవుతుంది
అప్పుడు
బతుకు సమరంలో
అంతర్ముఖంగా సవాలక్ష ప్రశ్నలు
సవాల్ విసురుతాయి
దుఃఖ భారంతో మనసు
జలపాతమై దూకుతుంది
జీవనేచ్ఛ గాలిలో
ఆశల దీపమై
మిణుకు మిణుకుమంటుంది
బ్రతకాలన్న కాంక్ష బలమై
బ్రతికిస్తున్నప్పుడు
పాట లయతప్పితే
గొంతును సవరించుకున్నట్లు
మనసును నిరంతనం
ప్రక్షాళన చేసుకోవాల్సిందే
అప్పుడే
సంకల్పం దృఢమై
లక్ష్యంపై గురి కుదురుతుంది

**నెల్లుట్ల సునిత**
**7989460657**

## ఏది నీ చిరునామా



మేను తాకుతున్న శీతల పవనమా
ఏది నీ చిరునామా
ఎవరిని వెతుకుతోంది నీ మనసు
ఎవరు నీ ప్రియతమా
మేఘంతో ఏమిటి నీ అనుబంధం
చినుకు పడగానే నీవు నాట్యమాడతావు
మనసు అనే ద్వారబంధం ద్వారా
ఎవరికి తెలియకుండా దొంగలా
కలల గజ్జులు కట్టుకొని
రయ్ రయ్ అని చక్కర్లు కొడుతూ
అల్లరి చేస్తుంటావు
వసంతంతో ఏమిటి నీ అనుబంధం
పూల పరిమళం మోసుకుంటూ వస్తావు
నాకు ఏకైక స్నేహితురాలు నీవే
నా శ్రేయాభిలాషి నీవే
దుఃఖం లో మునిగినపుడు ఓదార్పు నీవే
తోడు లేని ఒంటరి జీవితం
జీవితం కానే కాదు

**అరుణ డేనియల్**
**9000606889**

## వర్చ్యువలిజం..!



ఎండ్ టు ఎండ్ ఎన్క్రిప్టెడ్
అధునాతన సాంకేతిక యుగంలో
జీవించిన క్షణాలన్నీ దృశ్యమాలికలై
మరపు లేకుండా నిక్షిప్తమవుతున్నాయి..!
ఉరుకుల పరుగుల జీవితంలో
ప్రత్యక్షంగా పలుకలేని మాటలు
ముద్దబంతి పూల ఏమోజీలతో
ఫేస్ బుక్ కామెంట్ గా అలరారుతున్నాయి..!
రోజంతటి స్థితిగతులకు సాక్షీభూతమై
పంచుకున్న వాట్సాప్ మెసేజ్లన్నీ
స్పందనల వంతెనను నిర్మించే డాటాని
బ్యాకప్ చేస్తూ దాచేస్తున్నాయి..!
దాటి పోతున్న అనంతకాలంలో
ఎగిసి పడుతున్న రంగుల కలలు
మనసుని జ్ఞాపకమై స్పర్శించి
క్షణికమై వెనుదిరుగుతున్నాయి..!
పుట్టుక చావులకు అతీతంగా వర్చ్యువలిజం
మనల్ని వర్తమానంతో అనుసంధానిస్తూ
అనుభూతులన్నింటినీ ఉత్సవం చేస్తూ
సరికొత్తగా ముందుకు నడిపిస్తున్నది..!!

**డా. వాసాల వరప్రసాద్,**
**9490189847**

## నవవసంతపు సుస్వప్నం



పరిమళాల పూదోటన మంచుముత్యము
లొలికినట్టు
విరగకాచిన పళ్ళతోట నోరు తీపి చేసినట్టు
ఉషోదయపు సూరీడు సప్తవర్ణుడైనట్టు..
చందురుడై రోజంతా వెన్నెలే
కురిపించినట్టు...
మిణుగురుల మణిమాలలు విష్ణుతేజమైనట్టు
శివోహమన్న నాగరాజు వేన పూజలొందినట్టు
జానకమ్మ ఒరకంట రామునొంక జూసినట్టు
యథార్థ జీవనాన ఆ కళ్యాణకాంతి
నిండినట్టు...
ఆకలి అని అనగానే అన్నపూర్ణ
అవతరించినట్టు
ప్రతిగొంతుక మానవత్వపు జయధ్వానం
చేసినట్టు
సగటు మనిషి గుండెనిండ భరోసాయే
నిండినట్టు
ఉత్సాహం ఉరకలేసి అంబరానికెదిగినట్టు...
రాసే కలాలలో సామ్యవాదం పండినట్టు
తెలుపురంగు జెండా ఆకాశమంత
నిండినట్టూ
ఆలోచనలు మొలకెత్తి మెదడు పదును
తేలినట్టు
నిక్కమైన నిజాలతో సిరాచుక్క లొలికినట్టు...
మదిమురిసిన మేధావ్నినజ్యోతు
లెలిగించినట్టు
ఆ వెలుగులజిలుగులలో
సురాజ్యమవతరించినట్టు
ఇళ్లు అలికి గుమ్మానికి మావితోరణం
కట్టినట్టు
నవవసంతం ఆశలతో మనసు
పరవశించినట్టు
సుస్వప్నపు భావన కళ్లముందు
అవతరించినట్టు...

**అశోక్ గుంటుక**
**9908144099**

## పార్టీ ఫిరాయింపుదారులు



అధికారం ఉన్నన్నాళ్ళు
అధినాయకుల అడుగులకు మడుగులొత్తుతూ
అందినకాడికి అమరించుకున్నోళ్లు
పదవిలాలసతో ప్రజా తీర్పును పరిహసిస్తున్నరు
పదవి లేకపోతే
జీవితమంతా అంధకారమైనట్టు
లోకమంతా ఆగమై పోతదన్నట్టు
టికెట్ ఇచ్చిన పార్టీకి పంగనామాలు పెట్టి
పదవినిచ్చిన నేతకు పొర్లుదండాలు పెడుతుర్రు
నియోజకవర్గ అభివృద్ధన్న
అనుచరుల ఒత్తిడన్న
కార్యకర్తల కోరికన్న
ప్రభుత్వ పాలసీ నచ్చిందన్న
అవన్నీ ఉత్త సొల్లు కబుర్లు
బూటకపు మాటల బుకాయింపులు
అందలమెక్కలన్నదే అంతిమారాటం
లోగుట్టు పెరుమాళ్ళ కెరకన్నట్టు
అస్మదీయుల ఆస్తులు
పరిశ్రమలు,పాఠశాలలు,పానశాలలు
ఫాం హౌజులు, రియల్ఎస్టేట్ కబ్జాలు
కాంట్రాక్టులు, బినామీ బిజినెస్ లు
ప్రజలకే మెరుక పార్టీ ఫిరాయింపుదారుల
కండువాల మాటు రహస్యాలు
అయినా మన పిచ్చి గాని
ప్రజల మనోభావాలకు విలువ ఎక్కడ?
పార్ట్ టైం రాజకీయ నేతలకు
పార్టీ సిద్ధాంతాల అక్కరెక్కడ?

**డా. ఎడ్ల కల్లేశ్**
**9866765126**

# విష్ణుకుండిన వంశం, మాఠర వంశం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

## విష్ణుకుండిన వంశం

శాతవాహన సామ్రాజ్య పతనానంతరం ఆంధ్రదేశాన్ని ఏకచ్ఛత్రాదిపత్యంగా పాలించిన రాజవంశాలలో విష్ణుకుండిన వంశం పేర్కొనదగినది. మహోజ్వల చరిత్ర కల విష్ణుకుండిన రాజన్యుల చరిత్ర అనుపమానమైనది. అసదృశమైనది. ఇక్ష్వాకు వంశీయుల సామంతుడిగా లేదా మాండలికుడిగా వున్న విష్ణుకుండిన వంశ స్థాపకుడైన మహా రాజేంద్రవర్మ మహబూబ్ నగర్ మండలంలోని అచ్చంపేట తాలూకాలో వున్న అమరాబాదు ప్రాంతాన్ని పాలించాడు.

శాలంకాయన వంశీయులలో బలహీనులైన రాజులు ఆంధ్రదేశాన్ని ఏలుతున్న కాలంలో విష్ణుకుండిన వంశీయులు కృష్ణానది ఉత్తరాన వున్న అత్యధిక భూభాగాలను ఆక్రమించుకుని రాజ్యాన్ని విస్తరించుకున్నారు. విష్ణుకుండిన రెండవ మాధవ వర్మ వాకాటక రెండవ పృధ్వీసేనచక్రవర్తి ఏకైక కుమార్తె వాకాటక మహాదేవిని వివాహమాడి విష్ణుకుండిన వాకాటక రాజ్యాలను పాలించాడు. బలవంతమైన రాజవంశాలతో సంబంధ బాంధవ్యాలను ఏర్పరుచుకుని విష్ణుకుండిన వంశీయులు దీర్ఘకాలం ఆంధ్రదేశాన్ని పాలించారు. విష్ణుకుండినులు మొదట్లో అమరాబాదు ప్రాంత పాలకులుగా వుండి, రాజ్యాన్ని విస్తరించి, ఇంద్రపురిని రాజధానిగా పాలించారు. వీరికి దెందులూరు,వేల్పూరు, విజయవాడ, విజయస్కంధా వారములుగాను, అమరావతి, బెజవాడ, ఇంద్రపురి రాజధానులుగాను వుండేవి. విష్ణుకుండిన వంశ స్థాపకుడు మహారాజేంద్రవర్మ, శాలంకాయన, ఆనందగోత్రిక, పల్లవ రాజన్యులు ఒకరితో ఒకరు కలహించే కాలంలో అమరాబాదు, ఏలేశ్వరం ప్రాంతాలలో తన అధికారాన్ని సుస్థిరపర్చుకుని, క్రీస్తుశకం 358 లో విష్ణుకుండిన రాజ్యాన్ని స్థాపించి, క్రీస్తుశకం 370 వరకు 12 సంవత్సరాలు పాలించాడు. మహారాజేంద్రవర్మ అనంతరం అతడి కుమారుడు మొదటి మాధవవర్మ క్రీస్తుశకం 370లో సింహాసనం అధిష్టించి, క్రీస్తుశకం 398 వరకు 28 సంవత్సరాలు పాలించాడు.ఇతడు అమరాబాదు, కీసర, భువనగిరి ప్రాంతాల దాకా తన రాజ్యాన్ని విస్తరించాడు.

మొదటి మాధవవర్మ తరువాత అతడి కుమారుడు మొదటి గోవిందవర్మ విష్ణుకుండిన రాజ్య పీఠాన్ని అధిష్టించినాడు. ఇతడు క్రీస్తుశకం 398 నుండి 435 వరకు సుమారు 38 సంవత్సరాలు పాలించాడు. గోవింద వర్మ గొప్ప విజేత. పరిపాలనాదక్షుడు. బౌద్ధమతానుయాయి. శాలంకాయన రాజ్యం క్షీణదశలో వుండగా, గోవిందవర్మ విజృంభించి, కృష్ణా-గోదావరీ నడులమధ్యన వున్న భూభాగాలను జయించి, రాజ్యాన్ని విస్తరించాడు. గుంటూరు ప్రాంతాన్ని కూడా జయించి మహాసామ్రాజ్య నిర్మాణానికి అంకురార్పణ చేశాడు. మహారాజపదవిని అలంకరించాడు. మొదటి గోవిందవర్మ బౌద్ధమతానురక్తుడు. మహోజ్ఞాని. అనేక దేవాలయాలను నిర్మించాడు. విష్ణుకుండిన తొలిరాజులలో ఇతడు అగ్రగణ్యుడు.

మొదటి గోవిందవర్మ కుమారుడు రెండవ మాధవవర్మ తండ్రి అనంతరం రాజయ్యాడు. ఇతడు విష్ణుకుండిన రాజన్యులలో అత్యంత ప్రతిభావంతుడు. అజేయుడు. సార్వభౌముడు. దక్షిణాపథం మాత్రమే కాకుండా దక్షిణ భారతాన్ని కూడా జయించాడు. ఇతడు వైదికమత నిరతుడు. 11 సార్లు



ద్విగ్విజయ యాత్రలు చేసి శత్రురాజులను ఓడించి అశ్వమేధ యాగాలను, రాజసూయ యాగాలను చేశాడు. సువిశాలమైన విష్ణుకుండిన సామ్రాజ్య నిర్మాణానికి రెండవ మాధవ వర్మ అనేక రాజ్యాలను జయించాడు. విష్ణుకుండిన వంశ ప్రతిష్టను ఇనుమడింప చేశాడు. ఇతడి పరిపాలనాకాలం క్రీస్తుశకం 435-470. సుమారు 35 సంవత్సరాలు పాలించాడు.

ఒండవ మాధవవర్మ పెద్దకొడుకు దేవవర్మ తండ్రి అనంతరం సింహాసనాన్ని అధిష్టించి కొద్దికాలం మాత్రమే-3 సంవత్సరాలు, పాలించాడు. ఆయన తరువాత కుమారుడు మూడవ మాధవవర్మ క్రీస్తుశకం 473 లో సింహాసనం అధిష్టించి, క్రీస్తుశకం 522 వరకు, అంటే సుమారు 49 సంవత్సరాలు పాలించాడు. ఇతడి రాజధాని నేటి అమరావతి, నాటి అమరపురం. మూడవ మాధవవర్మ పరాక్రమవంతుడు. పల్లవులు ఆక్రమించిన భూభాగాలను ఇతడు తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. సుదీర్ఘకాలం పాలన చేసి, విష్ణుకుండిన ప్రతిష్టను ఇనుమడింప చేసి, వైదిక మతాన్ని ఆదరించాడు. ఇతడి పినతండ్రైన విక్రమేంద్రవర్మ మూడవ మాధవవర్మ మీద యుద్ధాలు చేసి విజయం సాధించి రాజయ్యాడు.

విక్రమేంద్రవర్మ క్రీస్తుశకం 522 నుండి 528 వరకు సుమారు 6 సంవత్సరాలు పాలించాడు. ఇతడు బౌద్ధమతాభిమాని. మహాకవి. గొప్ప యోధుడు. అతడి అనంతరం కుమారుడు ఇంద్రవర్మ రాజ్యానికి వచ్చాడు. ఇతడు గొప్ప శూరుడు. రాజ్య తంత్రజ్ఞుడు. అనేక యుద్ధాలలో విజయుడై, సుస్థిరమైన రాజ్యపాలన చేశాడు. ఇంద్రవర్మ విష్ణుకుండిన సామ్రాజ్యాన్ని 29 సంవత్సరాలు (క్రీస్తుశకం 528-556) పాలించాడు. అనేక దేవాలయాలను నిర్మించాడు. బ్రాహ్మణులకు అగ్రహారాలను దానంగా ఇచ్చాడు.

ఇంద్రవర్మ కుమారుడు విక్రమేంద్ర భట్టారకవర్మ రాజ్యానికి వచ్చి సుమారు 15 సంవత్సరాలు (క్రీస్తుశకం 556-570) పాలించాడు. ఇతడి పాలనాకాలమంతా యుద్ధాలలో, సత్కార్యాలు చేయడంలో గడిచింది. దాయాదులతో పోరాడాల్సి వచ్చింది. పల్లవులకు, విష్ణుకుండినులకు వున్న వైరం వల్ల ఆంధ్ర భూభాగాల మీద పల్లవ సింహవర్మ ప్రచండ సైన్యంతో దండెత్తాడు. విక్రమేంద్ర భట్టారకవర్మ పరాజయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.

## బ్రాహ్మణ రాజులు - 9, 10

అయినా యుద్ధంలో వీరవిహారం చేశాడు. పృధ్వీమూలరాజు సహాయం చేయడం వల్ల పల్లవ సైన్యం ఛిన్నా భిన్నమై పోయింది.

తండ్రి అనంతరం విక్రమేంద్ర భట్టారక వర్మ కుమారుడు రెండవ గోవిందవర్మ రాజయ్యాడు. క్రీస్తుశకం 570 నుండి క్రీస్తుశకం 576 వరకు, సుమారు 6 సంవత్సరాలు మాత్రమే పాలించాడు. గోవిందవర్మ పరాక్రమశాలి. రెండవ గోవిందవర్మ కుమారుడు నాల్గవ మాధవవర్మ తండ్రి అనంతరం క్రీస్తుశకం 576 లో సింహాసనాన్ని అధిష్టించి, సుదీర్ఘకాలం పాలించాడు. అశ్వమేధ యాగాలు చేశాడు. చాళుక్యులు ఆంధ్రదేశాన్ని ఆక్రమించే నాటికి మాధవవర్మ ముసలివాడు. అయినప్పటికీ వీరావేశంతో యుద్ధంలో పోరాడి క్రీస్తుశకం 623 లో మరణించాడు.

నాల్గవ మాధవవర్మ కుమారుడు మంచన భట్టారకుడు తండ్రి అనంతరం రాజై, సామంత, మాండలికులను సమీకరించుకుని, చాళుక్యులతో పోరాటం కొనసాగించాడు. రాజధాని లేని రాజుగా, అనుచరుల సహాయంతో సైన్యాన్ని సమకూర్చుకుని, చాలాకాలం యుద్ధాలు చేసి, చివరకు జయసింహ వల్లభుడి చేతిలో చనిపోయాడు. ఇతడి పాలనాకాలం క్రీస్తుశకం 623-624. ఇతడితో విష్ణుకుండిన రాజ్యం అంతరించింది.

## మాఠర వంశం

ఖారవేల మహారాజు అనంతరం కళింగ దేశం మాఠర వంశీయుల పాలనలోకి వచ్చింది. సముద్ర గుప్తుడి దక్షిణాపథ, దక్షిణ భారత దిగ్విజయానంతరం కళింగ రాజ్యం చిన్న-చిన్న రాజ్యాలుగా తలెత్తాయి. మాఠర వంశీయులు పిష్టపురం రాజధానిగా కళింగ దేశాన్ని ఏలసాగారు. కాలక్రమంలో వీరికి పిష్టపురం బదులుగా వర్ధమాన పురం, సింహపురాలు రాజధానులుగా వర్ధిల్లాయి. ఈ వంశీయులలో మొదటి రాజు శక్తివర్మ. బృహత్పలాయన, శాలంకాయన, ఆనందగోత్రికుల లాగా వీరు కూడా గోత్రనామాన్ని వంశనామంగా గ్రహించిన విప్రులు. శక్తివర్మ నాల్గవ శతాబ్దంలో కళింగ దేశాధీశుడయ్యాడు. ఇతడి రాజధాని పిష్టపురం. ఇతడు క్రీస్తుశకం 350-365 మధ్య కాలంలో 15 సంవత్సరాలు పాలించాడు.


శక్తివర్మ కుమారుడు అనంతవర్మ క్రీస్తుశకం 365 లో కళింగ రాజ్యాధినేత అయ్యి ఒక సంవత్సరం మాత్రమే పాలించాడు. ఇతడు శక్తిమంతుడు కాదు. శాలంకాయన వంశీయులు, వాసిష్ట గోత్రీకులైన ప్రభువులు పిష్టపురం మీద దండయాత్రలు చేయడం వల్ల అనంతవర్మ తన రాజధానిని సింహపురానికి మార్చాడు. కాని ఎక్కువ కాలం రాజ్యభారం వహించలేదు. ఇతడి అనంతరం ఆయన కుమారుడు అనంత శక్తివర్మ సింహాసనం అధిష్టించాడు. ఇతడు కడు సమర్థుడు. ఇతడి కాలం నుండి సింహపురి మాఠర వంశీయుల రాజధానిగా వర్ధిల్లినది. సింహపురం సింగాపురంగా ప్రఖ్యాతిగాంచినది. ఇది శ్రీకాకుళం, నరసన్నపేటల మధ్యన వున్నది. అనంత శక్తివర్మ సింహపుర రాజ్యాన్ని అతి సమర్థవంతంగా క్రీస్తుశకం 365 నుండి క్రీస్తుశకం 394 వరకు 29 సంవత్సరాలు పాలించాడు.

అనంత శక్తివర్మ తరువాత అతడి కుమారుడు చండవర్మ సింహపురాదీశుడు అయ్యాడు. ఇతడు కళింగ రాజ్యాన్ని క్రీస్తుశకం 394 నుండి క్రీస్తుశకం 400 వరకు 6 సంవత్సరాలు పాలించాడు. చందవర్మ కుమారుడు ఉమావర్మ తండ్రి అనంతరం కళింగ రాజ్య పీఠాన్ని అలంకరించాడు. ఆయన రాజ్యారంభ కాలంలోనే సింహపురాన్ని కోల్పోయాడు. ఇతడు క్రీస్తుశకం 400 నుండి క్రీస్తుశకం 440 వరకు సుమారు 40 సంవత్సరాలు పాలించాడు.

ఉమావర్మ అనంతరం అతడి కుమారుడు విశాఖవర్మ కళింగ రాజ్యాధికారం వహించాడు. ఇతడు కొద్దికాలం మాత్రమే పాలించాడు. విశాఖవర్మతో మాఠర వంశీయుల పాలన అంతరించింది. కళింగ దేశాన్ని గాంగ వంశీయులు స్వాధీనపర్చుకున్నారు.

# బాలల బొమ్మల "నాన్నారం కథలు"

ఒకప్పటి ఉమ్మడి కుటుంబాల్లో అమ్మమ్మ తాతయ్యలు పెద్దవాళ్లు కథలతో పాటు అనేక విషయాలు చెప్పేవారు .బయట దొరికే రకరకాల పుస్తకాలను కొనుక్కొని తెచ్చి మరి చదివి వినిపించేవారు. లైబ్రరీకి వెళ్లేవారు. కానీ ఉమ్మడి కుటుంబాలు కనుమరుగైన తర్వాత వేర్పాటు కుటుంబాలు ఏర్పడ్డాయి. పిల్లలకు కథలు చెప్పే వారు కరవయ్యారు.ఇప్పుడు అందరిదీ ఉరుకుల పరుగుల జీవితం అయింది. పిల్లల భావి జీవితానికి ఉపయోగపడే విషయాలను చెప్పి , వారిని గొప్పగా ఎవరు తీర్చిదిద్దుతారు. మరి పిల్లల మనసుల్లో మంచి విషయాలు బలంగా నాటుకోవాలి. అంతేకాకుండా పిల్లల అంతర్గత శక్తులను బయటకు తీసి మనో వికాసాన్ని కలిగించాలంటే దానికి ఒకటే మార్గం అదే బాల సాహిత్యం .ఏ దేశంలో నైనా" బాల సాహిత్యం ఉన్నత ప్రమాణాలను సంతరించుకొని ఉంటుందో ఆ దేశ భవిష్యత్తు చాలా బాగుంటుంది ".చదువు అంటే చదవడం రాయడం బట్టి పట్టి పరీక్షలు రాయడం కాదు. నైతిక విలువలతో సమాజానికి బాధ్యత కలిగిన వ్యక్తిత్వం కలవారిగా ఆత్మస్థైర్యంతో ధైర్యంతో జీవించడం నేర్పించడం .అందుకే పాఠ్యపుస్తకాల తో పాటు బాల సాహిత్య పుస్తకాలను కూడా చదివించాలి .మంచి చెడు విచక్షణ లేకపోవడం. దుర్గుణాలకు కారణం చిన్న వయసులో బాలసాహిత్యం చదవకపోవడం, పెద్దలు చెప్పకపోవడం. అందుకే పిల్లలతో బాల సాహిత్యం



చదివిస్తే వారిలో అనేక సుగుణాలను పెంపొందింప చేయవచ్చు. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చి దిద్దవచ్చు. పసి మొగ్గల్లాంటి బాల బాలికలకు అర్థవంతమైన నీతి కథలను అందిస్తున్నారు ఆర్ సి కృష్ణస్వామి రాజుగారు. సహజసిద్ధమైన కథ వస్తువులతో బాల సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్నారు .సమాజం పట్ల బాధ్యత కలిగిన సాహితీవేత్తగా పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతున్నారు. రాజు గారి కలం నుండి జాలువారిన బాలల కోసమే రాసిన నాలుగవ బొమ్మల కథల సంపుటి "నాన్నారం కథలు". ఇందులో వాస్తవ జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నీతి కథల ద్వారా తెలియజెప్పే ప్రయత్నం చేశారు.

ఇందులో మొత్తం కథలు 30. దేనికదే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. మొదటి కథ "మతి మరుపు నాన్న "చివరి కథ "బంగారు కోడి పెట్ట.'

"అక్షరాల తోవ". బడికి వెళ్ళే పిల్లలు చదువుకోకుండా సముద్రములో చేపలు పట్టడానికి ప్రాముఖ్యత ఇస్తున్నారు. బడికి వెళ్ళడానికి ఆసక్తి చూపడం లేదు. రచయిత ఈ కథలో "ఆస్తులున్న వాడి కన్నా, అక్షరాలు నేర్చిన వాడే మిన్న"అనే చక్కటి సందేశాన్ని అందించాడు. "పిల్లలు బడిలో , పెద్దలు పనిలో" ఉండాలని తెలియజెప్పారు.

మరో చక్కటి సందేశాన్ని అందించే కథ "దత్త పుత్రుడు ఎంపిక". మనం అనే పదం "కలుపుకుప పోయే తత్వం," మీ అనే పదం "వేరు" అనే భావం ఉంది. అందరితో మనం కలుపుకు పోయె విధంగా ఉండాలనే విషయాన్ని ఈ కథలో తెలుసుకుంటారు.

"వడగండ్లు" కథలో మన మంచి కోరే వారి కోపం వడగండ్లు లాంటిది. వారు కఠినంగా మాట్లాడినపుడు బాధ కలిగినా ఆ మాటల వల్ల మనకు మంచే జరుగుంది. చెడు జరుగదు అనే సందేశం అందించారు రచయిత ఆర్ సి కె రాజు గారు."పొద్దు తిరుగుడు పువ్వు" కథలో మొక్కకు సంబంధించిన పిల్లలకు తెలియని సమాచారం అందించాడు."బంగారు కోడిపెట్ట "కథలో సమయస్ఫూర్తితో ఏ విధంగా వ్యవహరించాలో తెలిపే చక్కటి కథ .ఇలా ఆర్ .సికే రాజు రాసిన ప్రతి ఒక కథ ఆణిముత్యంగా చెప్పవచ్చు.ఇలాంటి బొమ్మలతో కూడిన కథలు వారి కలం నుండి జా లు వారాలని కోరుకుంటూ వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

ఇందులో మొత్తం పేజీల సంఖ్య 101. పుస్తకం ధర 140. పుస్తక ముఖ చిత్రం జంతువుల బొమ్మలతో అందంగా తీర్చి దిద్దారు.

పుస్తక ప్రతులకు: ఆర్ సి కృష్ణస్వామి రాజు, 9393662821

**పుస్తక సమీక్షకులు:**
**యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105**


# కష్టజీవి కన్నీటి చిరునామా.. "మత్తడి దునికిన కోపుల నీళ్లు" నవల.

సాహిత్య ప్రక్రియలలో కథలు, వ్యాసాలు మరియు నవలలకు ప్రత్యేక స్థానం ఉంది. వివరంగా చెప్పాలనుకున్న ప్రతి విషయాన్ని కూలంకషంగా విశ్లేషించడం నవలల ద్వారానే సాధ్యమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

"పేదవాడిగా పుట్టడం నీ తప్పు కాదు, పేదవాడిగా చనిపోవడం నీ తప్పు" అన్నఅబ్దుల్ కలాం మాట అక్షర సత్యం. సమస్యలను సాకుగా చూపుతూ విజయం సాధించలేకపోయామని వాపోయే చాలా మంది యువత మనకు నిజ జీవితంలో తారసపడుతుంటారు. మరి కొందరు మాత్రం తమ తల్లిదండ్రుల మాటలను ఆదర్శంగా తీసుకుని ఎన్ని ఆటంకాలు, అవమానాలు ఎదురైనా అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. లక్ష్యం ముందు లక్ష సవాళ్లనైనా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నవారే లక్ష్యాన్ని సాధిస్తారనేది జగమెరిగిన సత్యం.

నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన ఎంతో మంది విద్యార్థులు తమకంటూ ఓ ఆశయం పెట్టుకుని సమాజంలో ఎదురైన అవమానాలను అవకాశాలుగా మలచుకొని ఉన్నత ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. అయితే వారిలో కొందరు తమ లక్ష్యసాధనలో ఎదుర్కొన్న ఆటుపోట్లను భావి తరాలకు లేదా ప్రస్తుత యువతకు ఎలాంటి సందేశాన్ని అందించలేక పోతున్నారు. కాగా మరి కొందరు తమ స్వీయానుభావాలను రచనలు, నవలల రూపంలో నేటి యువతకు స్ఫూర్తిగా అందిస్తున్నారు. కొందరు రచయితలు ఇప్పటివరకు అనేక అంశాలపై నవలలు వెలువరించినా యువతను ఉత్తేజపరిచే అంశాలతో వెలువడిన నవలలు చాలా తక్కువే. ఈ నేపథ్యంలోనే భారత డైనమిక్ లిమిటెడ్ (బీడీఎల్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ "డాక్టర్ వెన్నం ఉపేందర్ ( ' కలం నుండి జాలువారింది యువతకు స్ఫూర్తి దాయకమైన నవల "మత్తడి దునికిన కోపుల నీళ్లు".

రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన వెన్నం ఉపేందర్ గారి స్వగ్రామం సూర్యాపేట జిల్లా, మద్దిరాల మండలం లోని మారుమూల పల్లె గుమ్మడవెల్లి. ఆయన జీవితంలో తినడానికి తిండి లేక పస్తులున్న సందర్భాలెన్నో. కాలే కడుపుకి కాసిన్ని నీళ్లు, సలిపించే గాయానికి కాసింత పశుమూత్ర పూత అన్నట్లుగా ఆయన ఆకలి ఆర్త నాదానికి కాసిన్ని నీళ్ళే ఊరట, పేదోడికి గాయాలైతే



గాయం నొప్పి కన్నా పైసల కోసం తండ్లాడె నొప్పి ఎక్కువ. పైసలు లేక పశు మూత్రం తో గాయంపై రాసుకుని ఉపశమనం పొందిన జీవితం ఆయనది. అలా ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఆశయం కోసం ఆకలిని అదిమిపెట్టి, ఆశయమనే నిచ్చెన మెట్లు ఎక్కి తీరాలనే అకుంఠిత దీక్షతో పుస్తకాల పురుగయిండు. పేద జీవితం గట్టెక్కాలంటే చదువే మార్గమని భావించాడు. ఉపేందర్ చూపు చదువుపైనా, ఆకలి అటకపైనా సాగిన ఆయన జీవన ప్రస్థానం ఇతివృత్తంగా అక్షరీకరించిన నవల ఈ "మత్తడి దునికిన కోపుల నీళ్లు".

సాధారణంగా కొన్ని నవలల్లోఒకే అంశాన్ని విశ్లేషించి రాస్తారు. కానీ వెన్నం ఉపేందర్ నవలలు మాత్రం భిన్నంగా ఉంటాయి. పాఠకులకు కృతజ్ఞతా భావాన్ని కలిగించేలా మరియు వారి హృదయాలను కదిలించేలా చాలా అంశాలు అద్భుతంగా వివరించబడ్డాయి. ఈ నవలలోని ఇతివృత్తాలు అక్షరీకరించబడిన జీవితం, అనాథల జీవనం - చితికిన పసితనం, హైస్కూల్ చదువులు - ఆమ్లపు చినుకుల స్పర్శలు, సినిమా చూద్దామా - అయ్యో శని మామా, మా ఊరు మా ఇల్లు - ఎప్పటికి ఒడవని ముచ్చట. తెగి అతికిన ఇంటర్-కంట అలుగు పోసిన కన్నీరు, కలలతో ములాకాతు, రంగులు వెలిసిపోయిన ఓ తాత కల, కుండ పలిగిన కల, చెదిరిన పెళ్లి పల్లకి కల, చచ్చి మర్లబతికిన కల, మా నాయన ఖాలినపడ్డ కల, తెలిగిపోతున్న తల్లివేర్ల కల, మా జీవితాలే అప్పు పడ్డయి,

ఆయన వెలువరించిన "అక్షరీకరించబడిన జీవితం" ఇతివృత్తం ద్వారా గ్రామీణ యువతకు అమూల్యమైన సందేశాన్ని అందించారు. గ్రామీణ యువత ఎదగాలంటే, ఒదిగి చదువుకోవాలని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా చదువును నిర్లక్ష్యం చేయొద్దని, "నీ వల్ల గాదన్న నిచ్చెన మెట్లు ఎక్కి తీరాలి. ఆకలి భౌతికం - ఆవేదన మానసికం" అని ఈ నవలలోని నేపథ్యం పాఠకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా అమ్మతనంలో ఉన్న కమ్మతనాన్ని ఒక కవిగా వర్ణించిన తీరు అత్యద్భుతం. అమ్మతనం ఆగి పోవద్దు - భార్య అని మనం అనుకుంటాం కానీ. భార్య అమ్మ రూపంలో అమ్మే భార్య (స్వప్న) అని పాఠకుల హృదయాలను కదిలించారు.

"హైస్కూల్ చదువులు - ఆమ్లపు చినుకుల స్పర్శలు" ఇతివృత్తాన్ని పరిశీలించగా ఆయన స్వగ్రామంలో 8 వ తరగతి లేకపోవడంతో చదువు కోసం కాలినడకన రోజుకు 16 కిలోమీటర్లు ప్రయాణిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని చదువును కొనసాగించిన తీరు పాఠకుల హృదయాలను ద్రవింపచేస్తుంది. ఆ సమయంలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తుచేసుకుంటూ పాఠకులకు తన బాల్య స్మృతులను పరిచయం చేస్తూ అక్షరీకరించారు. ఆయనది చెప్పులు కొనలేని పరిస్థితి, ఎవరికి చెప్పుకోలేని దుస్థితి. ఆయన నడక ప్రయాణంలో కాలికి కసితీరా గుచ్చుకున్న తుమ్మ ముండ్లు , అపుడప్పుడు బాటకు అడ్డంగా ఎదురయ్యే తాసు-పాములు, రోజుకోసారి వచ్చిపోయే ఎర్రబస్సు లను చూస్తూ సాగిన హైస్కూల్ సదువు ఆమ్లపు చినుకుల సుఖాన్ని తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. పూట గడవని పరిస్థితి వారిది. 8 వ తరగతిలో చేరిన కొన్ని నెలలకే హాస్టల్ సీట్ వచ్చినప్పటికీ గొడ్ల కొట్టంతో కూడిన హాస్టల్ లో సాయంకాలమైతే పక్కనే పశువుల మంద, హాస్టల్ చుట్టూ దోమలు స్వైరవిహారం చేస్తుండేవి. ప్రతిరోజు పచ్చిపులుసు, వంకాయ, గోంగూర కూరలు. సుఖమెరగని హాస్టల్ జీవితం. హాస్టల్ లో పురుగులు పడిన అన్నం తిని తిని నెలకోసారి జ్వరం. హాస్టల్ కి నాయన తెచ్చిన పుస్తకాన్ని అతిమధురమైన జ్ఞాపకంగా గుర్తించుకోవడం గొప్ప విషయం. ఒకరోజు వాళ్ళ నాన్న రెండు కోరికలు కోరిండు. ఒకటి ఆకాశంలో ఎగురుతున్న విమానాన్ని చూపిస్తూ "నువ్వు ఇలాంటి గాలిమోటార్లల్ల తిరగాలి అది నా కల. రెండోది నువ్వు ఇంగ్లీష్ లో గల గల మాట్లాడుతుంటే చూడాలనుందని. నాయనంటే ఏడాదికోమారు వికసించే జ్ఞాపకం. నాయనంటే అనుభవాల అక్షయపాత్ర. నాయనున్నపుడు జుర్రుకోవాలన్న సోయి లేదు - జారిపోయాక జాడ లేదు అని చమత్కారమైన సూక్తులతో పాఠకుడిని కంటతడి పెట్టించే విధంగా తన హృదయాంతరాలలో గూడుకట్టుకున్న భావాలకు జీవం పోశారు. నాయన బతికుండగా నా చదువు నాయనకు అన్నం పెట్టడానికి పనికి రాలేదు కానీ అప్పు పత్రాలు రాయడానికి మాత్రం పనికొచ్చిందని తన బాధను వ్యక్తం చేశారు.

ఈ ప్రపంచంలో అమ్మ కష్టం ముందు ఏది సరితూగదు అనే విషయాన్ని తన అమ్మ పడిన కష్టాన్ని "కలలతో ములాకాతు" లో ఎంతో వివరంగా విశ్లేషించారు. ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు అందరిలాగే తన అమ్మ కూడా గునుగు పూలు, బంతి పూలతో బతుకమ్మ పేర్చడం చూసేది కానీ చెరువు దగ్గరకు బతుకమ్మ ఆడేందుకు వెళ్లడం ఎప్పుడూ చూడలేదు. పేర్చిన బతుకమ్మ ఇంటి పక్కన వారికి ఎవరికో ఇచ్చేది ఒక రోజు అమ్మను అడిగాడు "అమ్మ నువ్వు ఎందుకు బతుకమ్మ పట్టుకొని చెరువు దగ్గరకు రావు అని అడగగా అడగగా ఓ రోజు అమ్మ చెప్పిన సమాధానం "బోసి మెడ, కాళ్లకు మెట్టెలు లేవు యెట్లా రాను కొడుకా" అది విన్న కొడుకు కళ్ళలో మత్తడి దూకిన కోపుల నీళ్లు లాగా కళ్లలో నీళ్లు దునికినాయి. లోకమంతా సదువు బందు చేసి, నాలుగు రూపాయలు వచ్చే పని చేయమన్నప్పుడు అమ్మ ఒక్కతే నువ్వు చదువుకోవాలి బిడ్డ, నువ్వు సదివి సదివి పెద్ద కొలువులు జెయ్యాలి నీ కష్టాలు నష్టాలు నేను చూసుకుంటా బిడ్డ అని అమ్మ చెప్పిన మాటలను అక్షరీకరించి పాఠకులను ఉద్వేగానికి గురి చేశారు.

**కష్టపడని తనముంటే కష్టాలను నిందించకు!**
**కలం రాయలేకుంటే కాగితాన్ని నిందించకు!**

ఈ సృష్టిలో ప్రతి మనిషికి ఆటంకాలు ఎదురవడం సహజమే కానీ, ఆశయం దిశగా అడుగులు వేస్తూ, అడ్డంకులను అవకాశాలుగా మార్చుకున్నప్పుడే విజయం మీ వద్దకు చేరుతుందనేది అక్షర సత్యం. చదవాలనే కోరిక బలంగా ఉండి, చదవడానికి డబ్బు లేని నిరుపేద యువతకు ఈ "మత్తడి దునికిన కోపుల నీళ్లు" ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందనడంలో ఎలాంటి సంశయం లేదు.

వెన్నం ఉపేందర్ రచనలు కర్రు పుట్టింది, నారుమడి, నివేదనగా కవిత్వం, నెమలిక బరువు, ఎండమావి, కొన్ని వెలుగు నీడలు, మహాత్మాగాంధీ మంచి మాటలు ప్రతి రచనలో కూడా పాఠకుడిని ఆకర్షించే నవరసాలు చొప్పించడం వెన్నం ఉపేందర్ రచన నైపుణ్యానికి కలికితురాయిగా నిలుస్తుంది. వాస్తవిక ఘటనలను కథావస్తువుగా ఎంచుకుని తనలోని భావాలను కథలోని పాత్రల ద్వారా పాఠకుల గుండెల్లో గుచ్చుకునేలా చెప్పిన తీరును అభినందించడానికి మాటలు సరిపోవు అనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. నేటి యువతకు ఉపయోగపడే మరిన్ని నవలలు వెన్నం ఉపేందర్ కలం నుండి జాలువారాలని ఒక పాఠకుడిగా నా ప్రగాఢ ఆకాంక్ష.

**- కోట దామోదర్, 9391480475**

సూర్య
విజయవాడ
సోమవారం
1 ఏప్రియల్ 2024
5

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కీలక నిర్ణయం

ప్రముఖ ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ కీలక నిర్ణయం తీసుకుంది. తన హెచ్‌డీఎఫ్‌సీ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 100 శాతం వాటాను విక్రయించాలని నిర్ణయించింది. ఈ లావాదేవీ స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో జరుగుతుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్విస్ ఛాలెంజ్ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ ఎడ్యుకేషన్ వాటాను ఎవరు కొనుగోలు దారులను ఖరారు చేస్తుంది. ఆ తర్వాత బ్యాంక్ బిడ్డర్ ప్రయోజనాల కోసం డాక్యుమెంటేషన్ ప్రాసెస్‌ను ప్రారంభించనున్నట్లు పేర్కొంది.

**స్విస్ ఛాలెంజ్ పద్ధతి**

స్విస్ ఛాలెంజ్ పద్ధతి అనేది ఓ కంపెనీలో వాటాను మరో సంస్థకు అమ్మేందుకు ఉపయోగపడే బిడ్డింగ్ ప్రక్రియ.

ఆసక్తిగల సంస్థ (సాధారణంగా ఒక ప్రైవేట్ సంస్థ) ఒక కాంట్రాక్ట్ లేదా ప్రాజెక్ట్ కోసం ఒక ప్రతిపాదనను ప్రారంభిస్తుంది.

అప్పుడు ప్రభుత్వం ప్రాజెక్టు వివరాలను బహిరంగంగా విడుదల చేసి, ఇతర పార్టీలను తమ ప్రతిపాదనలను సమర్పించమని ఆహ్వానిస్తుంది.

ఈ ప్రతిపాదనను ప్రారంభించిన అసలు బిడ్డర్(ఇక్కడ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్)కు తిరస్కరించే హక్కు ఉంది. అసలు బిడ్డర్‌కు నచ్చితే వాటా అమ్మకం ప్రక్రియ ముందుకు సాగుతుంది.

# పట్టు వదిలిన పసిడి



అంతర్జాతీయ మార్కెట్‌లో రికార్డ్ స్థాయికి చేరిన గోల్డ్ రేటు, అక్కడి నుంచి కొద్దిగా దిగి వచ్చింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,254.80 డాలర్ల వద్ద ఉంది. ఈ రోజు, మన దేశంలో బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. వెండి రేటు కూడా స్థిరంగా ఉంది.

**తెలంగాణలో బంగారం, వెండి ధరలు :**హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ 62,750 వద్దకుబీ 24 క్యారెట్ల బంగారం ధరరూ 68,450 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర రూ 51,340 వద్దకు చేరిఖిది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో రూ 81,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.

**ఆంధ్రప్రదేశ్‌లో బంగారం, వెండి ధరలు :**విజయవాడలో 10 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర రూ62,750 వద్దకు 24 క్యారెట్ల బంగారం ధర రూ 68,450 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర రూ 51,340 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర రూ 81,000గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

# బీరంగూడలో ముజిగల్ అత్యాధునిక మ్యూజిక్ అకాడమీ



హైదరాబాద్, : భారతదేశపు అతిపెద్ద మ్యూజిక్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్, ముజిగల్ తమ 8వ అత్యాధునిక సంగీత అకాడమీని హైదరాబాద్‌లోని బీరంగూడా లో ప్రారంభించింది. బీరంగూడా (హైదరాబాద్)లో ఉన్న అకాడమీ 1500 చ.అ విస్తీర్ణం లో సాటిలేని సౌకర్యాలు కలిగి ఉంది. ఇది గాత్రం మరియు వాయిద్యంతో సహా సంగీతం నేర్చుకోవడానికి అత్యంత అనుకూలమైనది. ముఖ్య అతిథి శ్రీమతి అనన్య భాస్కర్ (భారతీయ నేపథ్య గాయని), గౌరవ అతిథులు - కాటా శ్రీనివాస్ గౌడ్ (పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి) %ఐ% డా. లక్ష్మీనారాయణ ఏలూరి (వ్యవస్థాపకుడు-ముజిగల్) సమక్షంలో దీనిని ప్రారంభించారు.

దాదాపు 500 మంది విద్యార్థులకు పలు బ్యాచ్‌లుగా బోధన చేసే సౌకర్యాలు కలిగిన బీరంగూడా లోని ఈ మ్యూజిక్ అకాడమీలో పియానో, కీబోర్డ్, గిటార్, డ్రమ్స్, కర్నాటిక్ వోకల్స్, హిందుస్తానీ వోకల్స్ , వెస్టర్న్ వోకల్స్ లో బోధన చేస్తారు. ఈ మ్యూజిక్ అకాడమీ ప్రారంభం తరువాత, తొలి నెలరోజులూ ఉచితంగా సంగీత విద్యను చేరిన ప్రతి ఒక్కరికీ అందిస్తారు. ఆ తరువాత చేరిన ప్రతి ఒక్కరికీ ఒక నెల పూర్తి ఉచిత సంగీత విద్యను అందించనున్నారు.

సంగీత అభ్యాసంలో సమగ్రమైన కార్యాచరణ అందించడం ద్వారా మరియు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రూపాలలో బోధనతో సంగీత విద్యలో అత్యున్నత ప్రమాణా లను ముజిగల్ యొక్క అత్యాధునిక అకాడమీ ఏర్పరిచింది. ఇదే కేంద్రం లో సంగీత పరికరాలను సైతం విక్రయాలకు అందుబాటులో ఉం చారు.

బీరంగూడా లో ముజిగల్ అకాడమీ ప్రారంభం గురించి ముజిగల్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి మాట్లాడుతూ " సంగీత విద్యను అందరికీ చేరువ చేయాలనే మహోన్నత లక్ష్యంతో ముజిగల్ అకాడమీ తీర్చిదిద్దాము. అభ్యాసకులకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన కేంద్రాన్ని తమకు దగ్గరలో అందిస్తుంది. సంగీతంలో అత్యుత్తమ అభ్యాసం మరియు బోధన అనుభవాలను ఈ కేంద్రం అందించనుంది. భారతీయ శాస్త్రీయ మరియు పాశ్చాత్య సంగీతంలో విస్తృత శ్రేణి కోర్సులను ఇది అందిస్తుంది. ఈ కోర్సులను నిష్ణాతులైన సంగీత అధ్యాపకులు బోధించనున్నారు. వీటితో పాటుగా, అభ్యాసకులను లక్ష్యంగా చేసుకుని ఓ నిర్మాణాత్మక కరిక్యులమ్ (బోధనాంశాలు), పీరియాడిక్ ఎస్సెస్‌మెంట్స్, సర్టిఫికేషన్, సౌకర్యవంతమైన ఫీజు చెల్లింపు ప్లాన్స్, సుశిక్షితులైన అధ్యాపకులను అందుబాటులో ఉంచాము" అని అన్నారు.

భారతదేశంతో పాటుగా యుఎస్‌ఏ, యుకె, ఆస్ట్రేలియా, యుఏఈలలో 10వేల మంది విద్యార్థులకు 400కు పైగా సుశిక్షితులైన సంగీత టీచర్లు మద్దతు అందిస్తున్నారు. ఇప్పటికే 40వేల తరగతులు విజయవంతంగా పూర్తయ్యాయి. ముజిగల్, అంతర్జాతీయంగా సంగీతాభిమానులైన అంటే వారు హాబీగా సంగీతం నేర్చుకుంటున్నా లేదా ట్రినిటీ గ్రేడ్ సర్టిఫికేషన్ కోసం తీవ్రంగా శ్రమించే వారైనా , విద్యార్థుల కోరికలను తీరుస్తుంది.

# అనిల్ అంబానీ కంపెనీ షేర్లలో తుఫాను..




రూ.28కి చేరిన రూపాయి స్టాక్ ఒకప్పుడు అంబానీ బ్రదర్స్ ఇద్దరూ దేశంలోనే కాక ప్రపంచ కుబేరుల జాబితాలో ఉండేవారు. అయితే తర్వాతి కాలంలో అనిల్ అంబానీ సంపదను కోల్పోవటంతో ఆయన ప్రాచుర్యం నుంచి కనుమ-రుగయ్యారు. అయితే ఇప్పుడు పరిస్థితులు చూస్తుంటే అనిల్ బౌన్సింగ్ బ్యాక్ అన్నట్లు కనిపిస్తోంది. వివరాల్లోకి వెళితే.. 2024 ఆర్థిక సంవత్సరం చివరి వారంలో రిలయన్స్ పవర్ షేర్లలో విపరీతమైన పెరుగుదల నమోదైంది. రిలయన్స్ అనిల్ ధీరూభాయ్ అంబానీ గ్రూప్ కంపెనీ రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ ద్వారా రుణ తగ్గింపు, మూలధన పెట్టుబడికి సంబంధించి వార్తలు మార్కెట్లు ఉన్నాయి. దీంతో రిలయన్స్ పవర్ షేర్లలో జోరు పెరిగింది. ఈ ర్యాలీ కారణంగా అనిల్ అంబానీ కంపెనీ షేర్ల ధర మార్చి 13, 2024న ఒక్కో షేరుకు రూ.20.40 వద్ద ముగిసిన తర్వాత ఎన్ఎస్ఈలో ఒక్కో షేరుకు రూ.28.25 స్థాయికి చేరుకుంది. గడచిన వారంలో షేర్లు దాదాపు 40 శాతం పెరుగుదలను చూశాయి

రిలయన్స్ ఏడిఏజి కంపెనీ స్టాక్ కోవిడ్ అనంతర రీబౌండ్‌లో బలమైన లాభాలను కనబరిచింది. గత నాలుగేళ్లలోన్ఎస్ఈలో రిలయన్స్ పవర్ షేర్ ధర ఒక్కో షేరుకు రూ.1.20 నుంచి రూ.28.25కి పెరిగింది. ఈ సమయంలో దాదాపు 2,250 శాతం పెరుగుదల నమోదైంది. వాస్తవానికి 2008లో రిలయన్స్ పవర్ కంపెనీ షేరు లిస్టింగ్ సమయంలో ఒక్కోటి రూ.450 ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టింది. ఎన్ఎస్ఈలో రూ.530, బీఎస్ఈలో రూ.547.80 రేటుకు జాబితా అయిన సంగతి తెలిసిందే.

%ఓ% ఛాయిస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా రిలయన్స్ పవర్ షేర్ల ఔట్‌లుక్‌పై మాట్లాడుతూ.. గత రెండు వారాలుగా రిలయన్స్ పవర్ షేర్లు స్థిరమైన పెరుగుదలను కలిగి ఉన్నాయన్నారు. అయితే రిలయన్స్ షేరు రూ.30 వద్ద అడ్డంకులు ఎదుర్కొంటోందన్నారు. పవర్ షేర్‌లు ఒక్కో షేరుకు రూ.22 స్థాయిలో బలమైన మద్దతును కలిగి ఉన్నాయన్నారు. అందువల్ల రిలయన్స్ పవర్ షేర్‌లను వారి పోర్ట్‌ఫోలియోలో కలిగి ఉన్నవారు ఒక్కో షేరుకు రూ.22 స్థాయిలో స్టాప్ లాస్‌ను కొనసాగించాలని, స్వల్ప కాలంలో స్టాక్ ధర రూ.34ను తాకవచ్చని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఈవారం మార్కెట్లోకి 8 కంపెనీల ఐపీవోలు..

## డబ్బుల కట్టలతో రెడీ అవ్వండి ఇన్వెస్టర్స్..




ఈవారం కొత్త నెల ప్రారంభం అవుతోంది. దేశీయ స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్లు కొత్త ఆర్థిక సంవత్సరం పెట్టుబడుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో వరుస ఐపీవోలు మార్కెట్లను ముంచెత్తేందుకు సిద్ధం అవుతున్నాయి. వీటిపై బెట్టింగ్ వేసేందుకు ఇన్వెస్టర్లు డబ్బు రెడీ చేసుకుంటున్నారు.

1- భారతి హెక్సాకామ్ ఐపీవో ఈ ఐపీవో 3 ఏప్రిల్ 2024న తెరవబడు తుంది. ఇది 5 ఏప్రిల్ 2024 వరకు పెట్టుబడిదారులకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపీవో పరిమాణం రూ.4275 కోట్లు. ఐపీవో ద్వారా కంపెనీ 7.5 కోట్ల షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.542-రూ.570గా నిర్ణయించబడింది.

.. 2- రేడియోవాలా ఐపీవో ఐపీవో గత వారమే ప్రారంభమైంది. ఈ ఐపీవోలో పందెం వేయడానికి చివరి అవకాశం ఏప్రిల్ 2, 2024 వరకు ఉంది. అంటే పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి ఇంకా 2 రోజుల సమయం ఉంది. ఈ ఎస్ఎమ్ఈ ఐపీవో పరిమాణం రూ.14.25 కోట్లుగా ఉంది. ఈ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.72 నుంచి రూ.76గా నిర్ణయించబడింది.

3- టిఏసి ఇన్ఫోసెక్ ఐపీవో ఈ ఐపీవోలో పందెం వేయడానికి పెట్టుబడిదారులకు ఏప్రిల్ 2 వరకు సమయం ఉంది. ఐపీవో పరిమాణం రూ.29.99 కోట్లు. కంపెనీ 28.3 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.100 నుంచి రూ.106గా నిర్ణయించబడింది.

4- యష్ ఆప్టిక్స్ %ఐ% లెన్స్ ఐపీవో ఈ ఐపీవో కూడా మార్చి 27న ప్రారంభమైంది. పెట్టుబడిదారులు తమ పందెం వేయడానికి ఏప్రిల్ 3 వరకు సమయం ఉంది. ఈ ఐపీవో పరిమాణం రూ. 53.15 కోట్లు. ఈ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.75 నుంచి రూ.81గా నిర్ణయించబడింది.

5- జై కైలాష్ నమ్కీన్ ఐపీవో ఐపీవో మార్చి 28 నుండి ఏప్రిల్ 3, 2024 వరకు తెరిచి ఉంటుంది. ఐపీవోకు ఒక్కో షేరు ధరను రూ.70 నుంచి రూ.73గా కంపెనీ నిర్ణయించింది. ఐపీవో ద్వారా కంపెనీ 16.34 కోట్ల తాజా షేర్లను జారీ చేయనుంది.

6- కె2 ఇన్‌ఫ్రాజెన్ ఐపీవో మార్చి 28న ఐపీవో ప్రారంభమైంది. కంపెనీ ఐపీవో ఏప్రిల్ 3 వరకు తెరిచి ఉంటుంది. ఈ ఐపీవో పరిమాణం రూ. 40.54 కోట్లు. ఈ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.111 నుంచి రూ. 119గా నిర్ణయించబడింది.

7- అలువింద్ ఆర్కిటెక్చరల్ ఐపీవో ఈ ఐపీవో మార్చి 28న ప్రారంభమైంది. కంపెనీ ఐపీవో ఏప్రిల్ 4 వరకు తెరిచి ఉంటుంది. కంపెనీ ఐపీఓ ధరను రూ.45గా నిర్ణయించింది. ఈ ఐపీవో పరిమాణం రూ.29.70 కోట్లు.

8- క్రియేటివ్ గ్రాఫిక్స్ సొల్యూషన్స్ ఇండియా ఐపీవో ఈ ఐపీవో ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.80 నుంచి రూ.85. మార్చి 28 నుంచి ఏప్రిల్ 4 వరకు కంపె నీ ఐపీవో కోసం తెరవబడుతుంది. ఈ ఐపీవో ద్వారా కంపెనీ 64 లక్షల తాజా షేర్లను జారీ చేయనుంది. ఐపీవో పరిమాణం రూ.54.40 కోట్లుగా ఉంది.

# కొత్త ఆర్థిక సంవత్సరంలో సరికొత్త ఆర్థిక నిర్ణయాలు



2023-2024 ఆర్థిక సంవత్సరం ఆదివారంతో ముగిస్తోంది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక ఆర్థిక సంవత్సరం ప్రారంభం అవ్వబోతోంది. ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో కొత్త కొత్త రూల్స్, పలు విషయాల్లో మార్పులు వస్తున్నాయి. ఆదాయ పన్ను, బ్యాంకు క్రెడిట్, డెబిట్ కార్డులు, ఈ-బీమా వంటి వాటిలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇక నుంచి ఇవన్నీ మనకి కొత్తగా కనిపించనున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ఎలా ప్రారంభించాలో తెలుసుకుందాం..

ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుండడంతో.. చాలా మంది సరికొత్త ఆర్థిక లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. అలా కొంద మందికి ఎలాంటి లక్ష్యాలు ఎంచుకోవాలనేదానిపై సరిగా అవగాహన ఉండదు. తెలిసినా సరే వాటిని ఎలా నెరవేర్చుకోవాలనే దానిపై స్పష్టత ఉండదు. అలాంటి వారి కోసం ఈ వార్త అంకితం.

**ఇలా మొదలు పెట్టండి..**

మనకు నెలకు ఎంత జీతం వచ్చినా సరే.. వచ్చిన దానిలో కొంత మొత్తంలో పెదుపు చేయడం అనేది తప్పకుండా అందరూ చేయాల్సింది. తక్కువ జీతం వచ్చినా సరే వారికి వచ్చే శాలరీలో కొంత మొత్తాన్ని పెట్టుబడి, సేవింగ్స్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటి వరకు వీటిని స్టార్ట్ చేయనివారు.. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభిస్తే చాలా మంచిది.

**ఆర్థిక స్థితిని అంచనా వేయాలి..**

ప్రస్తుతం మీరున్న ఆర్థిక పరిస్థితి ఏంటన్నది మీరు తప్పనిసరిగా తెలుసుకోవాలి. మీ నికర విలువను గుర్తించాలి. మీకున్న ఆస్తులు, బాధ్యతల మధ్య ఉన్న వ్యత్యాసమే మీ నిరక విలువగా పేర్కొంటారు. మీ నికర విలువ ఎక్కువగా ఉంటే మీరు లగ్జరీగా జీవించ వచ్చు. మీరు మీకు వచ్చిన ఆదాయంలో ఎంత శాతం ఖర్చు చేస్తున్నారనేది మీ స్థితిని తెలియజేస్తుంది. పెట్టుబడులు, పొదుపు సామర్థ్యాన్ని అంచనా వేయాలంటే ముందు మీరు మీ నికర విలువపై ఓ అంచనాకు రావాలి. ఇది చాలా అవసరం.

**ఆర్థిక లక్ష్యాలను గుర్తించాలి..**

ఆర్థిక లక్ష్యాలు అనేవి పలు రకాలుగా ఉంటాయి. ఇవి ముఖ్యంగా అవసరాలు, కోరికల రూపంలో ఉంటాయి. మీరు మీ అవరసరాలు, కోరికలు తీర్చుకోవాలంటే తప్పనిసరిగా డబ్బు అనేది అవసరం. చాలా మంది వీటిలో పిల్లల చదువు, కారు కొనడం, వివాహం వంటివి పెట్టుకుంటారు. అయితే ఇలాంటి వాటితో పాటుగా స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకొని.. దానికి అనుగుణంగా మీ సంపాదనలో కొంత భాగాన్ని పెట్టుబడి, పొదుపు చేయాల్సి ఉంటుంది.

**ఒకే చోట పెట్టుబడి పెట్టవద్దు..**

మీరు మీ దగ్గర ఉన్న డబ్బునంతటినీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఒకే చోట పెట్టుబడి వద్దు. ఎందు కంటే ఆ సంస్థ, కంపెనీకి ఏదైనా ఊహించని దెబ్బ తగిలితే మీ పెట్టుబడిని చాలా మొత్తంలో నష్టపోయే అవకాశం ఉంటుంది. అలా కాకుండా పలు చోట్ల పెట్టుబడి పెట్టుకోవడం చాలా ఉత్తమం. దీనికోసం మీరు ముందుగా ఎన్ని రకాల పెట్టుబడి పథకాలు ఉన్నాయో తెలుసుకోవాలి. నష్టాన్ని భరించే మీ స్థాయిని అంచనా వేసుకుని దానిక అనుగుణంగా.. మీ లక్ష్యాలకు తగ్గట్టుగా పెటుబడి పెట్టాలి.

**బీమా పాలసీ..**

మీ సంపాదనపైనే మీ కుటుబం అంతా ఆధారపడి ఉంటే.. మీరు తప్పకుండా వారికి ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రతి క్షణం మనది కాదు.. ఏ క్షణం ఏమైనా జరగవచ్చు. అందుకే మీరు ముందుగా వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బీమా పాలసీలు తీసుకోవాలి. పిల్లల చదువు, ఆరోగ్యం వంటి పలు రకాల పాలసీలను ఎంచుకోవాలి.

**పన్ను ప్రణాళికలు..**

ఆర్థిక సంవత్సరం ప్రారంభం అంటేనే పన్ను ప్రణాశికలను తప్పకుండా వేసుకోవాలి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అమలులోకి రాబోయో పన్ను విధానాలను ఎంచుకునేవారు.. పన్ను ఆదా చేసి పెట్టుబడులు ఎంచుకోవాలి.

# బల్కంపేట అమ్మవారిని దర్శించుకున్న నీతా అంబానీ



నీతా అంబానీ .. ఈ పేరు తెలియని వాళ్లు ఉండరు.. సినిమా స్టార్స్ కన్నా ఈ పేరు ఎక్కువగా వినిపిస్తుంది.. ఈమెకు ఫాలోయింగ్ కూడా ఎక్కువే.. సినీ హీరోయిన్లు కూడా ఈమెను ఫాలో అవుతున్నారు అంటే ఆమె క్రేజ్ ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదు.. సినీ స్టార్స్ కన్నా ఎక్కువ ఫాలోయింగ్ ఈమెకు ఉంది.. ఏ ఫంక్షన్ కు వెళ్లినా, పార్టీలకు వెళ్ళినా కూడా ఈమె స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తుంది..తన ఫ్యాషన్ ఐకాన్ తో ప్రజలను ఎప్పుడూ ఆశ్చర్యపరుస్తుంది.. ఈవెంట్‌తో సంబంధం లేకుండా, ప్రతిసారి కొత్తగా కనిపిస్తుంది. ఆమె ధరించే దుస్తులు, చెప్పులు, పర్సులు ఇలా అన్నీ సరికొత్తవిగా ఉండటం మాత్రమే కాదు.. చాలా ప్రత్యేకమైనవి.

అంతేకాదు నీతా అంబానీ కి క్రికెట్ అంటే చాలా ఇష్టం.. టీమ్ లను కొనుగోలు చేస్తుందన్న విషయం తెలిసిందే.. అందుకే ఎక్కడ క్రికెట్ మ్యాచ్ జరిగిన అక్కడ ఆమె దర్శనం ఇస్తారు.. తాజాగా ఆమె హైదరాబాద్ లో దర్శనం ఇచ్చారు.. హైదరాబాద్ లో ముంబై ఇండియన్స్ మ్యాచ్ జరుగుతున్న సందర్భంగా ఆమె హైదరాబాద్ కు విచ్చేసారు.. హైదరాబాద్ బల్కంపేట అమ్మవారినీ దర్శించుకున్నారు.. బుధవారం రాత్రి నీతా అంబానీ అమ్మవారినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..

ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ ఈవో కుంట నాగరాజు, చైర్మన్ కొత్తపల్లి సాయి గౌడ్, ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు.. దాదాపు 15 నిముషాల పాటు నీతా అంబానీ ఆలయంలోనే గడిపింది.. అనంతరం ఉప్పల్ స్టేడియంకు వెళ్లింది.. అమ్మవారినీ దర్శించుకున్నపుడు దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి..

# మార్చి నెలలో లాంచ్ అయిన సూపర్ కార్స్ ఇవే..!

దేశంలో కార్ల వినియోగం విపరీతంగా పెరిగింది. ప్రతి ఒక్కరూ కూడా కారులో ప్రయాణించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఇంటికేసి రెండు, మూడు కార్లు కూడా ఉంటున్నాయి. కార్ల కంపెనీలు కూడా కొనుగోలుదారులకు మంచి ఆఫర్లతో అట్రాక్ట్ చేస్తేన్నారు. సులభంగా కార్లను కొనుగోలు చేసే మార్గాలు చూపుతున్నారు. ప్రజలకు కూడా డబ్బును పక్కనపెట్టి.. కార్లను తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ప్రారంభంలోనే అనేక కంపెనీకి చెందిన రకరకాల కార్లు రిలీజ్ అయ్యాయి. అమ్మకాల్లో రికార్డులు నమోదు చేశాయి. ఇందులో అనేక లగ్జరీ కార్లు ,%ఠాఖం వీూం% సెగ్మెంట్ వాహనాలు ఉన్నాయి. ఇందులో కొన్ని ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఉన్నాయి. ఏ కంపెనీ ఏ వాహనాన్ని లాంచ్ చేసిందో చూడండి.




**హ్యుందాయ్ క్రెటా ఎన్ లైన్**

క్రెటా ఎన్ లైన్‌ను హ్యుందాయ్ భారత మార్కెట్లో అధికారికంగా విడుదల చేసింది. ఈ వాహనాన్ని కంపెనీ ఎక్స్-షోరూమ్ ధర రూ. 16.82 లక్షల నుండి రూ. 20.45 లక్షల వరకు విడుదల చేసింది. ఇది క్రెటా %ఠాఖం% ఆధారిత స్పోర్టీ వెర్షన్. ఇందులో 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్ ఇవ్వబడింది.

**BYDసీల్**

చైనీస్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ BYD కూడా మార్చి నెలలోనే భారతీయ మార్కెట్లో సీల్ అనే సెడాన్ ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. కంపెనీ ఈ వాహనాన్ని ప్రీమియం, డైనమిక్ పెర్ఫార్మెన్స్ శ్రేణులలో అందిం చింది. ఇందులో రెండు బ్యాటరీ ఆప్షన్‌లు ఉన్నాయి. ఇవి వాహనం గరిష్టంగా 650 కిలోమీటర్ల రేంజ్‌ను అందిస్తాయి. దీని ధర రూ.41 నుంచి 53 లక్షల మధ్యలో ఉంది.

**టాటా నెక్సాన్ డార్క్ ఎడిషన్**

టాటా మోటార్స్ మార్చి నెలలో నెక్సాన్ SUV, ICE ఎలక్ట్రిక్ వెర్షన్లలో డార్క్ ఎడిషన్‌ను రిలీజ్ చేసింది. దీని ధర రూ.11.45 లక్షల నుంచి రూ.19.49 లక్షల మధ్య ఉంది. ఈ SUV" కంపెనీ సెప్టెంబర్ 2023లో మాత్రమే ఫేస్‌లిఫ్ట్ చేసింది. దాని తర్వాత ఇప్పుడు దాని డార్క్ ఎడిషన్ తీసుకొచ్చింది

**లెక్సస్ LM350h**

%లగ్జరీ కార్ కంపెనీ లెక్సస్ కూడా మార్చి నెలలో LM350h మోడల్‌ను భారత మార్కెట్లో లగ్జరీ %వీూం%ని విడుదల చేసింది. సంస్థ యొక్క ఈ వాహనంలో అనేక గొప్ప ఫీచర్లను తీసుకొచ్చింది. దీని ఎక్స్-షోరూమ్ ధర రూ. 2 నుండి 2.5 కోట్ల మధ్య ఉంటుంది. నాలుగు, ఏడు సీట్ల ఆప్షన్‌తో దీన్ని తీసుకొచ్చారు.

**BMW 620d M స్పోర్ట్ సిగ్నేచర్**

మరో లగ్జరీ కార్ల తయారీ సంస్థ BMW కూడా 620d M Sport Signature కారును భారత మార్కెట్లో విడుదల చేసింది. కంపెనీ ఈ వాహనాన్ని డీజిల్ ఇంజన్‌తో మాత్రమే విడుదల చేసింది. ఈ లగ్జరీ సెడాన్ కారు ధరను రూ.78.90 లక్షలుగా ఉంచారు.

**MGకామెట్**

దేశంలోనే అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ వెహికల్ కామెట్‌ను ఫాస్ట్ ఛార్జర్‌తో మార్చి నెలలోనే కంపెనీ విడుదల చేసింది. MG కామెట్ EV లాంచ్ చేసినప్పటి నుంచి 3.3 kW AC ఛార్జర్ మాత్రమే అందుబాటులో ఉండేది. అయితే తాజాగా కంపెనీ అప్‌గ్రేడ్ చేసి 7.4 kW AC ఛార్జర్ ఆప్షన్ కూడా ఇచ్చింది. ఈ ఆప్షన్ ఎక్సైట్, ఎక్స్‌క్లూజివ్ ఎఫ్‌సి అనే టాప్ రెండు వేరియంట్‌లలో మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఫాస్ట్ ఛార్జర్‌తో కూడిన కామెట్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 8.3 లక్షల నుండి ప్రారంభమవుతుంది.

# తయారీ రంగంలోని హీరోలకు సెల్యూట్..

## మస్క్ ట్వీట్‌కు ఆనంద్ మహీంద్రా రిప్లై

తయారీ రంగంలోని వారి గురించి ఇటీవల టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గ్యారేజీలో ఒంటరిగా కూర్చొనే ఆవిష్కర్తల గురించి సినిమాలు వచ్చాయి.. తయారీ రంగానికి చెందిన వారి గురించి సినిమా రాలేదని అభిప్రాయ పడ్డారు. ఆ ట్వీట్‌కు పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా స్పందించారు. తయారీ రంగంలోని హీరోల గురించి సినిమాలు రావాల్సిందేనని అంగీకరించారు. ఎలాన్ మస్క్ అభిప్రాయంతో ఏకీభవించారు. తన కెరీర్ తొలినాళ్లను ఆనంద్ మహీంద్రా గుర్తు చేసుకున్నారు.

ఆటో ప్లాంట్‌లో ఉత్పత్తి విభాగంలో కెరీర్ ప్రారంభించానని ఆనంద్ మహీంద్రా ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఎక్కువ వస్తువులను ఉత్పత్తి చేయడం కోసం అక్కడ పని చేసే వారి నిరంతర కృషి, సమస్య పరిష్కారంలో చూపించే నైపుణ్యాలు ఆశ్చర్యం కలిగిస్తుంటాయి. వారి జీవిత కథలపై సినిమాలకు నిజంగా అర్హత కలిగి ఉన్నారు. మహీంద్ర కార్ల తయారీకి సంబంధించి తాము రూపొందించే షార్ట్ మూవీస్‌కు యూట్యూబ్‌లో విశేష ఆదరణ లభిస్తోందని వివరించారు. యూట్యూబ్‌లో మరిన్ని షార్ట్ ఫిల్మ్స్ రావాలని, దాంతోపాటు సినిమాలు కూడా తెరకెక్కించాలని ఆనంద్ మహీంద్రా అభిప్రాయ పడ్డారు.

# ఏప్రిల్‌లో బ్యాంక్ సెలవులు ఇలా

మార్చి నెల ముగిసిపోయింది.. మరో మూడు రోజుల్లో ఏప్రిల్ నెల రాబోతుంది.. అలాగే మార్చి 31 కి గత ఏడాది ఆర్థిక సంవత్సరం కూడా ముగిసిపోతుంది.. కొత్త ఆర్థిక సంవత్సరం మొదలవుతుంది.. ప్రతి నెల బ్యాంకులకు సెలవులు ఉంటాయి.. అదేవిధంగా ఏప్రిల్ లో కూడా సెలవులు ఉన్నాయి.. తాజాగా ఆ వివరాలను రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది.. ఆ నెలలో ఏకంగా 14 రోజులు సెలవులు ఉన్నాయని తెలుస్తుంది.. ఆ లిస్ట్ ను ఒకసారి చూసేద్దాం..

ఏప్రిల్ 1- సోమవారం- ఇయర్లీ అకౌంట్స్ క్లోజింగ్

ఏప్రిల్ 5- శుక్రవారం- బాబూ జగ్జీవన్ రామ్ జయంతి, జుమత్- ఉల్- విదా

ఏప్రిల్ 7- ఆదివారం- దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు

ఏప్రిల్ 9 మంగళవారం- ఉగాది, గుడి పడ్వా, తెలుగు నూతన సంవత్సరం తెలుగు రాష్ట్రాల బ్యాంకులకు సెలవులు..

ఏప్రిల్ 10 బుధవారం- రంజాన్ (ఈద్- ఉల్- ఫితుర్)- కేరళలోని బ్యాంకులకు హాలిడే.

ఏప్రిల్ 11- గురువారం- రంజాన్

ఏప్రిల్ 13- రెండో శనివారం- దేశవ్యాప్తంగా బ్యాంకులకు హాలిడే బిజు పండగ, బైశాఖి పండగ

ఏప్రిల్ 14- ఆదివారం

ఏప్రిల్ 15- సోమవారం కొన్ని రాష్ట్రాలకు హాలీడే

ఏప్రిల్ 17- బుధవారం- శ్రీరామనవమి..

ఏప్రిల్ 20- శనివారం- గరియా పూజ త్రిపురలో బ్యాంకులకు సెలవు..

ఏప్రిల్ 21- ఆదివారం

ఏప్రిల్ 27- నాలుగో శనివారం

ఏప్రిల్ 28- ఆదివారం

ఈరోజుల్లో బ్యాంకులు పనిచెయ్యవు ఏదైన పని ఉంటే ముందు రోజుల్లో చూసుకోవడం మంచిది..

సూర్య
విజయవాడ
సోమవారం
1 ఏప్రిల్ 2024


# యూపీలో 40 మందితో కాంగ్రెస్ స్టార్

న్యూఢిల్లీ: అత్యధిక లోక్సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్ లో లోక్సభ ఎన్నికల ప్రచారానికి 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను కాంగ్రెస్ పార్టీ ఆదివారంనాడు విడుదల చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా తదితరులు ప్రచారంలో పాల్గొంటారని యూపీ కాంగ్రెస్ విభాగం తెలిపింది.

పార్టీ ఇతర ప్రచారకర్తల్లో యూపీ రాష్ట్ర విభాగం చీఫ్ అజయ్ రాయ్, జనరల్ సెక్రటరీ ఇన్చార్జి అవినాష్ పాండే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. సల్మాన్ ఖుర్షీద్, మీరా కుమార్, అశోక్ గెహ్లాట్, దిగ్విజయ్ సింగ్, భూపేష్ బఘెల్, హరీష్ రావత్, సచిన్ పైలట్ సైతం జాబితాలో చోటుచేసుకున్నారు.

ఏప్రిల్ 5న మేనిఫెస్టో విడుదల

చివరి నిమిషంలో లోక్సభ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ ఏర్పాటు చేసిన బీజేపీపై యూపీ కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. తమ పార్టీ ఏప్రిల్ 5న మేనిఫెస్టోను విడుదల చేస్తున్నట్టు చెప్పింది. బీజేపీ 27 మంది సభ్యులతో ఈనెల 30న ఎన్నికల మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేసింది. కాగా, 80 లోక్సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్లో లోక్సభ ఎన్నికలు ఏప్రిల్ 19తో ప్రారంభమై జూన్ 1 వరకూ ఏడు విడతల్లో జరుగనున్నాయి.



# అద్వానీ ఇంటికి నడిచి వెళ్ళిన భారతరత్న



● ఇంటికి వెళ్లి అందించిన రాష్ట్రపతి ముర్ము..

న్యూఢిల్లీ... బీజేపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ పీఎం ఎల్ కే అద్వానీకి భారత రత్న అవార్డును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రదానం చేశారు. ఆయన ఇంటికి వెళ్లి ఈ పురస్కారం అందించారు.

ఎల్కే అద్వాణీ 1927 నవంబర్ 8న కరాచీలో జన్మించారు. ఆయన 14 ఏళ్ల వయస్సులో ఆర్ఎస్ఎస్లో చేరారు. 20 ఏళ్ల వయస్సులో ఆర్ఎస్ఎస్ కరాచీ వింగ్ కార్యదర్శిగా వ్యవహరించారు. ప్రస్తుతం పాకిస్థాన్లో ఉన్న హైదరాబాద్ డీజీ నేషనల్ కాలేజీలో లా విద్యను అభ్యసించారు. భారత్ నుంచి పాకిస్థాన్ విడిపోయిన తర్వాత.. అద్వానీ కుటుంబం ముంబై వలస వచ్చింది. అద్వానీ రాజస్థాన్లో ఆర్ఎస్ఎస్ ప్రచారక్గానూ వ్యవహరించారు. 1957లో ఢిల్లీలో జన్సంఘ్ ప్రధాన కార్యదర్శిగానూ పనిచేశారు. 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిచి 1967లో కౌన్సిల్ ఛైర్మన్ పదవి చేపట్టారు. 1970-72 మధ్య భారతీయ జనసంఘ్ ఢిల్లీ విభాగం అధ్యక్షుడిగా పనిచేశారు. అయోధ్య రథయాత్ర చేపట్టిన దేశవ్యాప్తంగా అద్వాణీ పేరు సంపాదించారు.

అద్వానీ 1970లో రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1976లో రెండోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1977-80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 1977-79 మధ్య కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1980లో రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు.

అటల్ బిహారీ వాజ్పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న కలిసి భారతీయ జనతా పార్టీని అద్వానీ ఏర్పాటు చేశారు. 1982లో మూడోసారి రాజ్యసభకు వెళ్లారు. 1996 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ సీట్లు గెలిచి పార్టీగా నిలిచింది. వాజ్పేయి ప్రధాని అయ్యారు. కానీ 13 రోజులకే ఈ సర్కార్ కూలిపోయింది. ఆ తర్వాత 1999లో బీజేపీ మళ్లీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.





# కేసీఆర్ వాహనంలో అణువణువూ సోదా

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లోక్సభ ఎన్నికలకు గడువు సమీపిస్తోన్న కొద్దీ తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. వలసలు, చేరికలు జోరుగా సాగుతున్నాయి. ప్రత్యేకించి- ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి వలసల బెడదను ఎదుర్కొంటోంది. సీనియర్లు సైతం కేసీఆర్, ఆయన పార్టీకి గుడ్బై చెబుతున్నారు. కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల్లో చేరుతున్నారు.

ఈ పరిస్థితుల్లో లోక్సభ ఎన్నికలను ఎదుర్కొనడానికి సమాయాత్తం అయ్యారు కేసీఆర్. జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టారు. నీరు అందక ఎండిపోతున్న పంటలను పరిశీలించడానికి ఉద్దేశించిన పర్యటనలు ఇవి. కరవుతో బారిన పడ్డ రైతన్నలను పరామర్శించడం, వారిలో ధైర్యం నింపడానికి ఆయన ఈ పర్యటన చేపట్టారు.

ఆదివారం ఉదయం జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలో పర్యటించారు. అక్కడ రైతులను పరామర్శించారు. ఎండిపోయిన పంటపొలాలను పరిశీలించారు. రైతన్నలతో మాట్లాడారు. అనంతరం అక్కడి నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలోని అరవపల్లికి బయలుదేరి వెళ్లారు. దీని తరువాత ఆయన నల్గొండ జిల్లా హాలియా మండలంలో పర్యటించారు.

అరవపల్లికి వెళ్తోన్న సమయంలో సూర్యాపేట్ వద్ద పోలీసులు ఆయన వాహనాన్ని తనిఖీ చేశారు. అణువణువూ సోదా చేశారు. సూర్యాపేట్ చెక్పోస్ట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. లోక్సభ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న కారణంగా ఆయన వాహనాన్ని తనిఖీ చేయాల్సి వచ్చింది.

తెలంగాణలో గల 17 లోక్సభ నియోజకవర్గాలకు మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించనుంది కేంద్ర ఎన్నికల సంఘం. ఒకే విడతలో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడుతాయి. వరంగల్ మినహా ఇప్పటికే అన్ని స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించారు కేసీఆర్. వరంగల్ లోక్సభ అభ్యర్థి కడియం కావ్య పార్టీ ఫిరాయించిన నేపథ్యంలో కొత్త నాయకుడి కోసం అన్వేషిస్తోన్నారు.

# సర్కారు పై సమరభేరి కెసిఆర్ జనం బాట

● రేవంత్ రెడ్డి లక్ష్యంగా అడుగులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ కు వరుస షాక్ లు తగులుతున్నాయి. బీఆర్ఎస్ ముఖ్య నేతలు కాంగ్రెస్ బాట పట్టారు. దీంతో..బీఆర్ఎస్ భవిష్యత్ ఏంటనే చర్చ మొదలైంది. కొద్ది రోజులుగా చోటు చేసుకుంటున్న పరిణామాల పై కేసీఆర్ ఇప్పటి వరకు స్పందించలేదు. ఇప్పుడు కేసీఆర్ రైతల వద్దకు వస్తున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ గట్టేందుకు సిద్ధమయ్యారు.





తెలంగాణలో రాజకీయం పదును ెక్కింది. సీఎం రేవంత్ ఆపరేషన్ బీఆర్ఎస్ కొనసాగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ కోలుకోకుండా దెబ్బ తీసే వ్యూహం అమలు చేస్తున్నారు. కడియం, కేకే వంటి సీనియర్లతో పాటుగా పలువురు ఎమ్మెల్యేలను తమ పార్టీ లోకి చేర్చుకొనేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. బీఆర్ఎస్ ను ఎంత మంది వీడినా ఎలాంటి నష్టం ఉండదని..కొత్త నాయకత్వం తయారు చేసుకుంటామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేసారు. ఇక, ఇప్పుడు ఎన్నికల సమయంలో ప్రభుత్వాన్ని టార్గెట్ చేసేందుకు కేసీఆర్ కొత్త కార్యాచరణ నిర్ణయించారు. ఆదివారం నుంచి కేసీఆర్ పొలం బాట పట్టారు.

ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఆయన రైతన్నల పరామర్శలు మొదలుపెట్టారు. తెలంగాణలో అకాల వర్షాలతో పాటు, నీరు అందక పంట నష్టపోయిన రైతులను పరామర్శిచారు. జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలం దారవత్ తండాలో, పదకొండున్నరకు సూర్యాపేట జిల్లాలోని అర్వపల్లిలో ఎండి పోయిన పంటల పరిశీలించారు. మధ్యాహ్నం 3 గంటలకు సూర్యాపేటలో మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీల అమలుపై కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే అవకాశముంది.

పంట నష్టపోయిన అన్నదాతలకు తగిన పరిహారం చెల్లించాలని కూడా కేసీఆర్ డిమాండ్ చేశారు. లోక్సభ ఎన్నికల వేళ కేసీఆర్ పొలంబాట రాజకీయంగా కీలకంగా మారుతోంది. పొలంబాటతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టడంతో పాటు రైతాంగానికి దగ్గరయ్యేందుకు యోచిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన కేసీఆర్ స్పందిస్తున్నారు. దీంతో, కేసీఆర్ ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం పైన ఏ విధంగా స్పందిస్తారు..కవిత అరెస్ట్ తో సహా తమ పార్టీ నేతలు వరుసగా కాంగ్రెస్ లో చేరికల పైన ఏం చెప్పబోతున్నారనేది, ముఖ్యంగా భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉంటుంది అనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# 50 ఏళ్ల నాటి సమస్యపై ఆరోపణలా?

● కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించిందంటూ ప్రధాని మోడీ మండి పాటు ● ప్రధాని మోదీకి డీఎంకే స్ట్రాంగ్ కౌంటర్.

● ప్రధాని మోదీ కళ్లు తెరవడం నిజంగా ఆశ్చర్యకరం అంటూ ఎద్దేవా

చెన్నై .. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా.. 1974లో ఇందిరా గాంధీ నేతృఎత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించిందని, ఇది కీలక తప్పిదమని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ఆరోపణలకు డీఎంకే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. పదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత కూడా ప్రతిపక్షాలపై నిందలు వేయడంలో బీజేపీ నిమగ్నమైందని చురకలంటించింది. ఈ పదేళ్ల కాలంలో తాను సాధించిన విజయాలపై ప్రచారం చేసేందుకు బీజేపీ భయపడుతోందని, అందుకే ప్రతిపక్షాలపై ఆరోపణలు చేయడంపైనే దృఎష్టి సారించింది డీఎంకే ఎద్దేవా చేసింది.

ఈమేరకు డీఎంకే అధికార ప్రతినిధి ఎస్ మనురాజ్ఎ క్స్ వేదికగా బీజేపీపై విరుచుకుపడ్డారు. దాదావు 50 ఏళ్ల నాటి సమస్యపై తన ప్రభుత్వం అందించిన సమాచారం ఆధారంగా ఓ వార్తా కథనం ద్వారా ప్రధాని మోదీ కళ్లు తెరవడం నిజంగా ఆశ్చర్యకరం. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి కూడా.. బీజేపీ తన విజయాల గురించి ప్రచారం చేసేందుకు భయపడుతోంది. కేవలం ప్రతిపక్షాలపై నిందలు వేయడంలోనే ఇప్పటికీ బిజీగా ఉంది అంటూ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. కచ్చతీవు ద్వీపం వ్యవహారం దౌర్భాగ్యమే అయినా.. అది కాలం చెల్లిన రాజకీయ సమస్య అని పేర్కొన్నారు. 50 ఏళ్ల నాటి ఇష్యూ గురించి ఇప్పుడు మాట్లాడాల్సిన అవసరం లేదని ఆయన పరోక్ష అభిప్రాయాన్ని తన ట్వీట్ ద్వారా వ్యక్తపరిచారు. కాగా.. కచ్చతీవు ద్వీపం ఇష్యూపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. కచ్చతీవు ద్వీపాన్ని ఎంత నిర్ద్వందంగా కాంగ్రెస్ వదులుకుందో కొత్త వాస్తవాలు వెల్లడిస్తున్నాయని.. ఇది ఇందిరాగాంధీ హయాంలో జరిగిన కీలక తప్పిదమని అన్నారు. ఇది ప్రతీ భారతీయుడికి కోపం తెప్పించే అంశమని.. కాంగ్రెస్ని ఎప్పటికీ విశ్వసించకూడదని ఈ అంశం పునరుద్ఘాటించిందని పేర్కొన్నారు. భారతదేశ ఐక్యత, సమగ్రత, ప్రయోజనాలను బలహీనపరచడమే కాంగ్రెస్ విధానమని ఓ వార్తా కథనాన్ని ఉటంకిస్తూ ఆరోపించారు. ఇందుకు కౌంటర్గానే డీఎంకే పైవిధంగా రియాక్ట్ అయ్యింది.

# కార్పొరేటర్ కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో కార్పొరేట్ ఇంటర్ కాలేజీలు అడ్మిషన్ల దందాపై చర్యలు చేపట్టాలని బీసీ విద్యార్థిన రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృఎష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన విద్యా సంవత్సరానికి రెండున్నర నెలల సమయం ఉన్నప్పటికీ పేరు పొందిన సంస్థలు ఇప్పటికే 90 శాతం పైగా అడ్మిషన్లు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.. రాష్ట్రంలో ఇంటర్ బోర్డ్ నియంత్రణ బోర్డు అధికారులు రెండు కార్పొరేట్ విద్యాసంస్థల చేతులు లో కీలుబొమ్మలుగా మారి వంత పాడుతున్నారని ఆరోపించారు.

ఒకే బ్రాంచ్ పై వందలాది

బ్రాంచ్ లు పెట్టి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక ఫీసులు వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అక్రమంగా చేపట్టిన అడ్మిషన్లు రద్దుచేసి ఇంటర్ బోర్డు పూర్తిగా ప్రక్షాళన చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఏడాది ప్రక్రియ ద్వారా అడ్మిషన్లు చేపట్టి ప్రతిభ కలిగిన విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజ్ నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వేముల రామకృఎష్ణ కోరారు.

# ఈవిఎంలను మేనేజ్ చేయకపోతే బీజేపీ గెలవలేదు

● అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ పై ఇండియా కూటమి నిరసన ● ప్రధాని మోదీ అంపైర్ని ఎంపిక చేసి అందరిపైనా ఒత్తిడి తెస్తున్నారంటూ రాహుల్ సెటైర్లు ● ఈవీఎమ్లు లేకపోతే, మ్యాచ్ ఫిక్సింగ్ జరగకపోతే ఎన్డిఏ 180 సీట్లకే పరిమితం

న్యూఢిల్లీ.... అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ని నిరసిస్తూ ఇండియా కూటమి ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. ఈ సభలో రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ ఈలోక్సభ ఎన్నికల్లో 400 సీట్లలో గెలుస్తామని చెబుతోందని, ఇదంతా మ్యాచ్ ఫిక్సింగ్ లాటిందేనని విమర్శించారు. ఈవిఎంలను మేనేజ్ చేయకపోతే బీజేపీ గెలవలేదని తేల్చి చెప్పారు. ఈసారి ఆ పార్టీకి 180 సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. ఐపీఎల్ మ్యాచ్లతో ఈ లోక్సభ ఎన్నికల్ని పోల్చుతూ ఈ వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ. ఐపీఎల్ మ్యాచ్లలో అంపైర్లపై ఒత్తిడి పెంచడం, ఆటగాళ్లను కొనేయడం, గెలవకపోతే కుదరదంటూ కేప్టెన్లని బెదిరించడం లాంటివి జరుగుతుంటాయని ఆరోపించారు రాహుల్. లోక్సభ ఎన్నికలు కూడా ఐపీఎల్ మ్యాచ్ లాంటిదేనని, ప్రధాని మోదీ అంపైర్ని ఎంపిక చేసి అందరిపైనా ఒత్తిడి తెస్తున్నారంటూ పరోక్షంగా దర్యాప్తు సంస్థలపై సెటైర్లు వేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాల వివాదాన్ని ప్రస్తావించారు. అకౌంట్స్ని ఫ్రీజ్ చేయడమేంటని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే కచ్చితంగా రాజ్యాంగాన్ని మార్చేస్తారని, దేశాన్ని మంటల్లో నెట్టేస్తారని మండి పడ్డారు రాహుల్ గాంధీ.

ఈవీఎమ్లు లేకపోతే, మ్యాచ్ ఫిక్సింగ్ జరగకపోతే, సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోకపోతే, మీడియాపై ఒత్తిడి చేయకపోతే బీజేపీ కనీసం 180 సీట్లు కూడా గెలుచుకోలేదు. ఐపీఎల్ మ్యాచ్లలో కేప్టెన్లను బెదిరించి మ్యాచ్ ఫిక్సింగ్ చేసినట్టు ప్రధాని మోదీ బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. అంపైర్లను ఆయనే ఎంపిక చేసి ప్లేయర్స్ని అరెస్ట్ చేయిస్తున్నారు. దేశంలో అతి పెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేయించారు. మేం ప్రచారం చేయాలన్నా చిల్లిగవ్వ లేకుండా పోయింది అని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే కచ్చితంగా రాజ్యాంగాన్ని మార్చేస్తారని, దేశాన్ని మంటల్లో నెట్టేస్తారని మండి పడ్డారు రాహుల్ గాంధీ. ఈ సారి ఎన్నికలు అత్యంత కీలకమైనవని, దేశ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగంలో మార్పులు రావడంతో పాటు దేశమూ ధ్వంసమైపోతుందని తేల్చి చెప్పారు.

ఈ ఎన్నికలు చాలా కీలమైనవి. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన సమయమిది. ఓటర్లు ఆలోచించకుండా ఓటు వేస్తే వాళ్ల మ్యాచ్ ఫిక్సింగ్ సక్సెస్ అవుతుంది. అదే జరిగితే వాళ్లు రాజ్యాంగాన్ని నాశనం చేస్తారు. ప్రజలకు గొంతుకనిచ్చే రాజ్యాంగాన్ని మార్చేసి దేశాన్ని ధ్వంసం చేస్తారు అని అన్నారు.

# కేసిఆర్ నాటకాలు బంద్ చేయాలి చామల కిరణ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ సీఎం కేసీఆర్ నాటకాలు బంద్ చేయాలని భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం గాంధీ భవన్లో మీడియాతో ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గం వెలుగుపల్లి కి వచ్చి ఎండిపోయిన పంటపొలాలు చూడాలనుకుంటున్న మీ నాటకాలు బంద్ చేయాలి.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 9 కిలోమీటర్ల దూరం లో బయ్యన్నవాగు ఉంది. అందులో 7 కిలోమీటర్ కాలువలు తవ్వితే ఈరోజు రుదమ్రదేవి చెరువుకు నీళ్లు అందుతున్నాయి... పదేళ్లు అధికారంలో ఉండి రెండు కిలోమీటర్లు కాలువలు తోవ్వలేని పరిస్థితులు వచ్చాయి. ఇవాళ వచ్చి పంట పొలాలు సందర్శిస్తున్నారని విమర్శించారు. గతంలో మీరు మాట్లాడినటువంటి వీడియోలు చూసుకోండి. మీరు మీ అల్లుడు ప్రచారాలకు వచ్చినప్పుడు 2014 నుండి 2023 వరకు ఇప్పుడున్న బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కూడా మీ వెంట ఉన్నారు. రిజర్వాయర్ మూడున్నర టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ ప్రాంతం సశ్యామలం చేస్తామని అన్నారు. ఒక్కనాడు కూడా పట్టించుకోలేదు. మీ పరిపాలనంతా ఫామ్ హౌస్ కే పరిమితమైంది ప్రజలకు సుఖసంతోషాలతో మంచి పరిపాలన అందించాలని మీకు లేదు. లక్షల కోట్లు పెట్టి ప్రాజెక్టులు కడితే అవి కూలిపోయినయి. కమిషనర్ల కోసమే మీరు దందాలు చేశారు. మీరు చేసినటువంటి పనులకు మీ కుటుంబ సభ్యులు జైల పాలవుతున్నారు. మీరు చేసే పనులు చూసి మీ కార్యకర్తలు నాయకులు పార్టీని వదిలి పారిపోతున్నారు. మీరు ఊర్లు తిరిగి నాటకాలు వేయకుండా..హైదరాబాదులో కూర్చొని మీ నాయకులను కార్యకర్తలను కాపాడుకోండి ప్రజలని తప్పుదోవ పట్టించకండిని హితవు పలికారు



# కచ్చతీవు ద్వీపం..శ్రీలంకకు ఇచ్చేసారు

● కాంగ్రెస్పై ప్రధాని మోడీ విమర్శలు ● దేశ సమగ్రత, సమైక్యత, ప్రయోజనాలను కాంగ్రెస్ పార్టీ బలహీన పరిచింది ● ఆర్టిఐలో వెలుగులోకి కాంగ్రెస్ పార్టీ మొండి నిర్ణయం ● కచ్చతీవు ద్వీపంపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకని నిలదీత



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. కచ్చతీవు ద్వీపం విషయంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని మోదీ ఎండగట్టారు. 1970లో కాంగ్రెస్ పార్టీ కచ్చతీవు ద్వీపాన్ని పొరుగు దేశం శ్రీలంకకు నిర్మొహమాటంగా ఇచ్చేయాలని కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంపై మండిపడ్డారు.

అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ.. దేశ సమగ్రత, సమైక్యత, ప్రయోజనాలను కాంగ్రెస్ పార్టీ బలహీన పరుస్తూ వచ్చిందని ఎక్స్వేదికగా ధ్వజమెత్తారు. 1974లో కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకు మొండివైఖరితో వదిలేసిన విషయానికి సంబంధించిన ఓ ఆర్టీఐ నివేదికపై ప్రధాని మోదీ ఆదివారం స్పందించారు.

కళ్లు తెరిపించే, ఆశ్చర్యకమైన.. కచ్చతీవు ద్వీపానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ మొండిగా తీసుకున్న నిర్ణయానికి చెందిన కొత్త నిజాలు వెలుగులోకి వచ్చాయి. కాంగ్రెస్ నిర్ణయం పట్ల భారతదేశ ప్రజలు ఆగ్రహించారు. కాంగ్రెస్ పార్టీని ఇక ఎప్పుడూ నమ్మొద్దని ప్రజలు భావించారు. ఆనాడు కాంగ్రెస్ అవలంభించిన మొండివైఖరి ప్రజల మదిలో నిలిచిపోయింది. 75 ఏళ్లుగా భారతదేశ సమగ్రత, సమైక్యత, ప్రయోజనాలను బలహీన పరచటమే కాంగ్రెస్ విధానంఅని మోదీ ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

కచ్చతీవు ద్వీపం 1975 వరకు భారత దేశంలో భాగంగానే ఉండేదని బీజేపీ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది అన్నారు. అక్కడికి తమినాడు మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్తుండేవారు. భారత్ ఒప్పదం అయిపోయాక తమిళమత్స్యకారులను శ్రీలంక అక్కడికి రానివ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కచ్చతీవు ద్వీపంపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా దీనికి తమ కుటుంబమే బాధ్యతవహిస్తుందని ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇక.. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై వేసిన ఆర్టీఐ పిటిషన్ ద్వారా కచ్చతీవు ద్వీపానికి సంబంధించిన కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. 1974లో ఇందిరా గాంధీ ఈ ద్వీపాన్ని అప్పటి మాజీ దివంగత ప్రధాని ఇందిరా గాంధీ శ్రీలంకకు అప్పగించినట్లు అందులో పేర్కొంది. లోక్సభ ఎన్నికల వేళ ఈ వ్యవహా రాన్ని బీజేపీ రాజకీయంగా ఉపయోగించుకోనున్నట్లు తెలుస్తోంది.

# రైతులను కాదు.. తీహార్ జైలులో ఉన్న కవితను పరామర్శించండి.. కాంగ్రెస్..



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యంత్రి కేసీఆర్ చేపట్టిన పర్యటనపై కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో వుండి పడుతున్నారు. కేసీఆర్ తీహార్ జైలులో ఉన్న కవితను పరామర్శిస్తే బాగుండేదని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటన విడ్డూరంగా ఉందన్న ఆమె.. కేసీఆర్ పర్యటించిన పొలంలో వరసగా నాలుగు బోర్లు వేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈ పొలానికి పక్కనే ఉన్న పొలంలోని బోరులో నీరు వస్తోందని చెప్పారు. కాళేశ్వరం కుంగి నీటిని దిగువకు విడుదల చేశారు కాబట్టే ఈ పరిస్థితి వచ్చిందని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దయాకర్ రావు జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు.

# గుజరాత్ ఘన విజయం - హైదరాబాద్కి తప్పని ఓటమి

● టైటిల్పై ఆశలు రేపిన సన్రైజర్స్

● సమష్టి వైఫల్యంతో మూడో మ్యాచ్లో హైదరాబాద్ పరాజయం

ముంబై పై ఘన విజయంతో టైటిల్పై ఆశలు రేపిన సన్రైజర్స్ హైదరాబాద్ . గుజరాత్( తో జరిగిన పోరులో తేలిపోయింది. సమష్టి వైఫల్యంతో మూడో మ్యాచ్లో హైదరాబాద్ పరాజయం పాలైంది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. అనంతరం ఈ లక్ష్యాన్ని గుజరాత్ మరో 4 బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది.

ఒక్కరి స్కోరు 30 దాటలే ?... గత మ్యాచ్లో భీకర బ్యాటింగ్తో అలరించిన సన్రైజర్స్ బ్యాటర్లు.. గుజరాత్పై భారీ స్కోర్లు చేయడంలో విఫలమయ్యారు. మంచి ఆరంభాలే దక్కినా వాటిని భారీ స్కోర్లుగా మలచ లేకపోయారు. ఏ ఒక్క బ్యాటర్ కూడా 30 పరుగుల మార్కు దాటలేదు. ఒమర్జాయ్ వేసిన తొలి ఓవర్లోనే సన్రైజర్స్ హైదరాబాద్కు 11 పరుగులు వచ్చాయి. ట్రావిస్ హెడ్ వరుసగా రెండు ఫోర్లు బాది మరోసారి భారీ స్కోరు అందించేలానే కనిపించాడు. కానీ జట్టు స్కోరు 34 పరుగుల వద్ద 17 బంతుల్లో 16 పరుగులు చేసిన మయాంక్ అగర్వాల్ను అజ్మతుల్లా ఒమర్జాయ్ అవుట్ చేశాడు. వన్డౌన్లో వచ్చిన అభిషేక్ శర్మ... వరుసగా రెండు సిక్సర్లు బాది మంచి టచ్లో కనిపించాడు. రషీద్ ఖాన్ వేసిన ఆరో ఓవర్లో అభిషేక్ వరుసగా రెండు సిక్సు బాదేశాడు. పవర్ ప్లే పూర్తయ్యే సరికి హైదరాబాద్ 56 పరుగులు చేసింది. ఆ తర్వాత కాసేపటికే హైదరాబాద్ రెండో వికెట్ కోల్పోయింది. 19 పరుగులు చేసిన ట్రావిస్ హెడ్ ఔటయ్యాడు. తర్వాత దూకుడుగా ఆడుతున్న అభిషేక్ శర్మ 29 పరుగులు చేసి అవుటయ్యాడు. సూపర్ ఫామ్లో ఉన్న హెన్రిచ్ క్లాసెన్ 13 బంతుల్లో 24 పరుగులు చేసి రషీద్ ఖాన్ వేసిన 14 ఓవర్లో నాలుగో బంతికి క్లీన్బౌల్డ్ అయ్యాడు. కాసేపటికే ఐడెన్ మార్క్రమ్ కూడా 17 పరుగులు చేసి ఔటయ్యాడు. దర్శన్ నల్కండే వేసిన 19 ఓవర్లో 12 పరుగులు వచ్చాయి. చివర్లో సమద్ 14 బంతుల్లో 3 ఫోర్లు 1 సిక్సుతో 29 పరుగులు చేయడంతో హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది.

గుజరాత్ తేలిగ్గానే..?...163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్కు అదిరే ఆరంభం దక్కింది. తొలి వికెట్కు వృఎద్ధిమాన్ సాహా-శుభ్మన్ గిల్ 36 పరుగులు చేశారు. వీరిద్దరూ నాలుగు ఓవర్లలోనే 36 పరుగులు జోడించారు. సాహా 13 బంతుల్లో 1 ఫోర్, రెండు సిక్సర్లతో 25 పరుగులు చేసి షెహబాజ్ అహ్మద్ బౌలింగ్లో అవుటయ్యాడు. సాయి సుదర్శన్ 45, శుభ్మన్ గిల్ 36 పరుగులు చేసి అవుటయ్యారు.

# బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది : వైయస్ షర్మిల



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : మనదేశంలో భారత రాజ్యాంగం నడవడంలేదని, బీజేపీ రాజ్యాంగం నడుస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే బీజేపీకి ఎందుకంత భయం? బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది. అందుకే ఈడీ, సీబీఐ వంటి సంస్థలను విపక్షాలపై ఉపయోగించి ఇబ్బందులకు గురిచేయాలని చూస్తోందని షర్మిల మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బలపడకూడదు. కాంగ్రెస్ పార్టీ వద్ద ఒక్క రూపాయి కూడా ఉండకూడదన్నదే బీజేపీ సర్కారు కుట్ర అని ఆరోపించారు. అందుకు నిరసనగా విజయవాడ ఐటీ ఆఫీసు వద్ద ధర్నా తలపెడితే పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటని షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రానికి ఒక్క మేలు చేయకపోయినా అదానీ, అంబానీల అనుచరులకు పదవులు ఎందుకు కట్టబెడుతున్నారో సీఎం జగన్ సమాధానం చెప్పాలని నిలదీశారు. చంద్రబాబు బీజేపీతో పొత్తు పెట్టుకుంది భయంతోనే అని పేర్కొన్నారు.

పెన్షన్ ఆలస్యం..ప్రభుత్వ కుట్ర : ప్రజలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి వాలంటీర్లను దూరంగా పెట్టాలని ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసింది. అటువంటి పరిస్థితుల్లో ప్రజలకు మరో మార్గం ద్వారా పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని రాజకీయ పార్టీలు కోరుతున్నాయి. ఆ క్రమంలో ఇదే అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహరెడ్డికి ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల ఫోన్ చేసి పెన్షన్ పంపిణీకి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఆయన సమాధానం ఇస్తూ పెన్షన్ పంపిణీకి 10 రోజులు పడుతుందని సమాధానం ఇచ్చారు.

దీంతో వైయస్ షర్మిల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ రెండు, మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో ప్రజలకు పెన్షన్ పంపిణీ జరగకుంటే మీ కార్యాలయం ముందే ఆందోళనకు దిగుతామని జవహర్ రెడ్డిని హెచ్చరించారు. వాలంటీర్ వ్యవస్థ లేకుంటే పెన్షన్ పంపిణీ చేయలేరా?. ఇతర ప్రభుత్వ ఉద్యోగులు లేరా? అంటూ సీఎస్‌పై వైయస్ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రభుత్వ యంత్రాంగం ఉంది దేనికని ఫోన్‌లోనే సీఎస్‌ను నిలదీశారు. డీబీటీ ద్వారా కూడా ఒక్క రోజులో పెన్షన్ పంపిణీ చేయవచ్చునని సూచించారు. పెన్షన్ దారుల పూర్తి వివరాలన్నీ మీ వద్దే ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పెన్షన్ల పంపిణీ ఆలస్యం చేయాలనుకోవడం ఈ ప్రభుత్వ కుట్రలో భాగమని ఆరోపించారు. ఎన్నికల కమీషన్ సూచన ప్రకారం వెంటనే పెన్షన్లు విడుదల చేయాలని సీఎస్‌ను వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు.

# లక్షల కోట్ల ప్రజాధనం విధ్వంసం

- రూ.3 లక్షల కోట్ల ప్రజాధనాన్ని విధ్వంసం చేసిన దొంగ జగన్
- పేదరికం లేని సమాజాన్ని చూడటమే నా జీవిత ఆశయం
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకున్నాం
- బాపట్ల ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

**బాపట్ల నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి** : పేదరికం లేని సమాజాన్ని చూడటమే తన జీవిత ఆశయమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. జగన్‌పాలనలో ప్రజల ఆదాయంతగ్గి ఖర్చులు విపరీతంగా పెరిగాయని దుయ్యబట్టారు. బాపట్లలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. తన మీద కేసులు పెట్టినా రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్నానని చెప్పారు. తుపాను వచ్చి రైతులు దెబ్బతింటే ప్రభుత్వం పట్టించుకోలేదు. బాధిత రైతులకు పరిహారం కూడా చెల్లించలేదు. రైతులంటే వైసీపీ ప్రభుత్వానికి కనీస గౌరవంలేదు. నేను పట్టిసీమ కట్టానని దాని ద్వారా నీళ్లు రాకుండా అడ్డుకున్నారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం. ఆస్తిలో మహిళలకు సమాన వాటా ఇచ్చింది ఎన్టీఆర్. ఈ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్రాన్ని గాడిలో పెడతా. మహిళల ఆత్మగౌరవం కోసం కృషి చేస్తా. 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం ద్వారా ప్రతి పిల్లవాడికి రూ.15 వేలు ఇస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామనిని చంద్రబాబు హామీ ఇచ్చారు.

**ఐదేళ్లు ఆకాశంలోనే తిరిగాడు** : గతంలో ఇక్కడ వరదలు వస్తే నేను వస్తున్నానని తెలిసి తాను కూడా పోటీగా ఇక్కడికి వచ్చాడు. ఆయన పరదాలు కట్టుకుని వచ్చాడు. ఆయన వస్తుంటే రెడ్ కార్పెట్ వేశారు. ఐదేళ్లు ఆకాశంలోనే తిరిగాడు. ఆయన ఆకాశంలో తిరిగితే కింద ఉన్న చెట్లన్నీ నరికేశారు. ఆయన ఆకాశంలో తిరిగితే కింద ఉన్న చెట్లు ఏం చేశాయి తమ్ముళ్లూ! అలాంటి దుర్మార్గుడు ఈ ముఖ్యమంత్రి. రెండు ఫొటోలు తీసుకుని వెళ్లిపోయాడు. అతడి వల్ల మీకేమైనా సాయం అందిందా? అలాంటి వ్యక్తికి మీరు ఓట్లు వేస్తారా?” అని చంద్రబాబు ప్రశ్నించారు.



**నన్ను నమ్మి భూమి ఇచ్చారు** : అమరావతి వంటి రాజధానితో రాష్ట్రం బాగుపడుతుందంటే, అక్కడి రైతులకు నేను ఒక ప్యాకేజి ఇచ్చాను. నన్ను నమ్మి వారు భూములు ఇచ్చారు. 10 వేల ఎకరాలు అన్ని అవసరాలకు పోను మిగులు భూమి ఉంది. గత ఎన్నికల నాటికి అక్కడ భూమి విలువ ఎకరా రూ.10 కోట్లు. హైదరాబాదులో హైటెక్ సిటీ మొదలుపెట్టక ముందు అక్కడ భూమి విలువ ఎకరా లక్ష రూపాయలు. హైటెక్ సిటీ కట్టాక అక్కడి స్థలం ధర రూ.20 కోట్లు, రూ.30 కోట్లకు పెరిగింది. ఇప్పుడక్కడ ఒక ఎకరా రూ.100 కోట్లు. అలాంటిది అమరావతిలో రూ.3 లక్షల కోట్ల ప్రజాధనాన్ని విధ్వంసం చేసిన దొంగ ఈ జగన్ మోహన్ రెడ్డి అని చంద్రబాబు విమర్శించారు.

**జగన్ పాలనలోనే బాదుడే..బాదుడు** : తాగునీరు కూడా ఇవ్వలేని అసమర్థుడు ఈ ముఖ్యమంత్రి. వైసీపీ పాలనలో ప్రజల ఆదాయం పెరిగిందా, లేక ఖర్చులు పెరిగాయా? అనేది ఆలోచించుకోవాలి. ఐదేళ్లుగా బాదుడే బాదుడు. ఆర్టీసీ చార్జీలు పెంచేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. విద్యుత్ చార్జీలు 9 సార్లు పెంచారు. చెత్త మీద కూడా పన్ను వేసిన ముఖ్యమంత్రిని నా జీవితంలో చూడలేదు. రాజకీయాలు శాశ్వతం కాదు..మనం చేసిన పనులు శాశ్వతం అని చంద్రబాబు అన్నారు.



**పవన్ కల్యాణ్ మొదటి నుంచి ఒకే మాట చెబుతున్నారు** : ఈసారి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఓ కూటమిగా పోటీ చేస్తున్నాయి. పవన్ కల్యాణ్ మొదటి నుంచి ఒకే మాట చెబుతున్నాడు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని చెబుతున్నాడు. అన్ని పార్టీలు పొత్తు పెట్టుకోవాలని చెప్పిన వ్యక్తి పవన్ కల్యాణ్. మేం పొత్తు పెట్టుకుంటే జగన్ మోహన్ రెడ్డికి నిద్ర రాదు. కుట్రలు చేస్తాడు. పొత్తు ఫెయిల్ కావాలని చూశాడు. కానీ నేను, పవన్ కల్యాణ్ ఒకటే ఆలోచించాం. రాష్ట్ర ప్రజల కోసం మనం పొత్తు పెట్టుకున్నాం. ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ కాదని భావించి రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక నిర్ణయానికి వచ్చాం. జగన్ చేసిన అప్పు చూస్తే, కొత్త అప్పు పుట్టే పరిస్థితి లేదు. రేపు మేం గెలిచాక సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరం. అందుకే బీజేపీతో కలిసి పొత్తు పెట్టుకున్నామన్నారు.

జగన్ నాపై వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడు : జగన్ నాపై వ్యతిరేకంగా మాట్లాడుతున్నాడు. మీకు 22 మంది ఎంపీలు ఉన్నారు. ఈ ఐదేళ్ల పాటు కేంద్రం తీసుకువచ్చిన అనేక బిల్లులకు మద్దతు ఇచ్చారు. కేంద్రంలో ముస్లింలపై తీసుకువచ్చిన బిల్లులన్నింటికీ జగన్ మద్దతు ఇచ్చాడు. ఇప్పుడు నన్ను విమర్శించే హక్కు ఉందా ఇతడికి?. మైనారిటీలకు ఏమైనా చేసింది నేనే. ఉర్దూ యూనివర్సిటీ తీసుకువచ్చాను. ఉర్దూ భాషను రెండో భాష కింద ప్రకటించింది నాటి టీడీపీ ప్రభుత్వమే. 35 వేల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.150 కోట్ల వరకు ఆర్థికసాయం అందజేశాం. రంజాన్ తోఫా ఇచ్చాం. మౌజన్ లకు, ఇమామ్ లకు మెరుగైన వేతనాలు ఇచ్చాం. ఈ ముఖ్యమంత్రి ఐదేళ్లుగా మైనారిటీలకు ఒక్కటైనా చేశాడా? అని చంద్రబాబు ప్రశ్నించారు.

## పురుహూతిక అమ్మవారి సేవలో పవన్ కళ్యాణ్



పిఠాపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : అష్టాదశ శక్తి పీఠాల్లో మహిమాన్విత క్షేత్రంగా పేరుగాంచిన పిఠాపురం శ్రీ పాదగయ క్షేత్రాన్ని ఆదివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సందర్శించారు. పురుహూతిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర కుంకుమార్చన చేసి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పూజా క్రతువులను ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్తి చేసి అమ్మ ఆశీస్సులు స్వీకరించారు. ఆలయానికి చేరుకున్న పవన్ కళ్యాణ్ కి అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మొదట విఘ్నేశ్వరుని పూజించి శ్రీ పాద శ్రీవల్లభుడి మూల స్థానం అయిన అవదంభర వృక్షానికి ప్రదక్షిణలు చేశారు. దత్తాత్రేయ అవతారం అయిన శ్రీ పాదవల్లభుని చరిత్రను ఈ సందర్భంగా అర్చక స్వాములు ఆయనకు వివరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యవారు, అమ్మవార్లకు అర్చనలు, శ్రీపాద వలభుని దర్శనానంతరం స్ఫటిక లింగాకారుడైన శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి పురుహుతికా అమ్మవారి దర్శనానికి వెళ్లారు. శక్తి పీఠంలో ప్రదక్షిణ అనంతరం అమ్మవారికి పట్టు చీర సమర్పించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. అత్యంత మహిమాన్విత శ్రీ చక్రాన్ని తాకి మొక్కులు మొక్కారు. అనంతరం పురుహూతిక అమ్మవారి ఆలయం మండపంలో వేద ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందచేశారు. దత్త పీఠ సందర్శన, అమ్మవారి దర్శనానంతరం ప్రముఖ దత్త క్షేత్రంగా పేరున్న దత్తపీఠానికి వెళ్లారు. అక్కడ శ్రీపాద వల్లభుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ స్వామి కరుణ కటాక్షాలు పవన్ కళ్యాణ్ ఆకాంక్షలు సిద్ధించాలన్న సంకల్పంతో వేద మంత్రోచ్చరణలతో అర్చనలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ శ్రీ పాదవల్లభునికి పట్టువస్త్రాలు సమర్పించారు. మోకాళ్లపై కూర్చొని దత్తాత్రేయునికి మొక్కారు. స్వామి వారికి పూజలు చేసిన ప్రత్యేక వస్త్రాలతో పవన్ కళ్యాణ్ ని సత్కరించారు. దత్తపీఠం ఆవరణలో ఉన్న అవదంభర వృక్షానికి నారికేళ ముడుపు కట్టి మొక్కులు మొక్కారు. ఈ కార్యక్రమంలో కాకినాడ లోక్ సభ జనసేన పార్టీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, నియోజక వర్గ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# యావత్ దేశం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తా !

- యావత్ దేశం మంగళగిరివైపు చూసేలా అభివృద్ధి చేస్తా !
- అధికారంలోకి వచ్చాక టిడ్కో కాలనీల్లో పూర్తి మౌలిక సదుపాయాలు
- 100రోజుల్లో గంజాయికి చెక్ పెడతాం
- మంగళగిరి, తాడేపల్లి రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్

**మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి** : దేశం మొత్తం మీద 4వేల అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి, రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే యావత్ దేశం మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి టిడ్కో కాలనీ, తాడేపల్లి మహనాడు కాలనీ రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారొచ్చు కానీ ఇచ్చిన మాట శాశ్వతం, గత ఎన్నికల సమయంలో టిడ్కో లబ్ధిదారులకు ఇచ్చిన హామీలను జగన్ ప్రభుత్వం గాలికొదిలేసింది, రెండునెలల్లో రాబోయే ప్రజాప్రభుత్వం పూర్తి మౌలిక సదు-పాయాలు కల్పిస్తుంది. పేదలు కూడా సౌకర్యవంతమైన జీవనం సాగించాలన్న ఉద్దేశంతో అత్యాధునిక టెక్నాలజీతో టిడ్కో ఇళ్లు నిర్మించాం. హైదరాబాద్ లో విలాసవంతమైన టౌన్ షిప్ ల మాదిరిగా టిడ్కో గృహ సముదాయాలను ఏర్పాటుచేశాం. ఈ ప్రభుత్వం వచ్చాక ఎక్కడి పనులను అక్కడే నిలిపివేసింది. 2019లో ఓడిపోయాక నాలో కసి, పట్టుదల పెరిగాయి. ప్రభుత్వానికి సమాంతరంగా సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలు అమలు చేశాను. తోపుడుబళ్లు, వాటర్ ట్యాంకులు, సిమెంటు బల్లలు, మహిళలకు స్వయం ఉపాధి శిక్షణతోపాటు కుట్టుమిషన్లు, పెళ్లికానుకలు వంటివి ఇచ్చాను. 4.11 సంవత్సరాలు ప్రజలకు చిత్తశుద్ధితో సేవలందించా. గత 25సంవత్సరాలుగా ఇక్కడ అధికారంలో ఉన్న మురుగుడు హనుమంతరావు కుటుంబం, ఆళ్ల రామకృష్ణారెడ్డిలు నేను చేసిన సంక్షేమంలో పదోవంతు కూడా చేయలేదు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, జై అమరావతి మా నినాదం. రాబోయే 5ఏళ్లలో పేదరికం లేని మంగళగిరి కోసం అహర్నిశలు కృషిచేస్తా. అండర్ గ్రౌండ్ డ్రైనేజి, తాగునీరు, రోడ్లు వంటి మౌలికసదుపాయాలు కల్పిస్తా, టిడ్కో రుణాల మాఫీపై చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. మహమ్మారిలా మారి యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయికి అధికారంలోకి వచ్చాక వందరోజుల్లో



చెక్ పెడతామని యువనేత లోకేష్ చెప్పారు.

**లోకేష్ ఎదుట టిడ్కో కాలనీ ప్రజల సమస్యల వెల్లువ** : మంగళగిరి టిడ్కో కాలనీ నివాసితులు యువనేత లోకేష్ కు సమస్యలను చెబుతూ మా కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది, నీటికోసం పక్కన ఉన్న రాజీవ్ గృహకల్ప కాలనీకి వెళితే వారు నీరు పట్టుకోనీయడం లేదు. మా కాలనీలో తాగునీటి కుళాయిలు ఏర్పాటుచేయాలి. కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉపాధి కల్పించాలి. అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటుచేయాలి. సెప్టిక్ ట్యాంక్ లీకేజి వల్ల దుర్గంధం వెదజల్లుతోంది, నేరుగా కాల్వలోకి వదలడం వల్ల ఇళ్లలో ఉండలేకపోతున్నాం. దోమల బెడద ఎక్కువగా ఉంది. సైడుకాల్వలు సరిగా లేకపోవడంతో వర్షంవస్తే నీరు రోడ్లపైకి వస్తోంది. బాత్రూమ్ లలో నీటి పైపుల లీకేజి కారణంగా ఇబ్బంది పడుతున్నాం. కాలనీ పక్కనే ఉన్న చెరువు ప్రమాదకరంగా మారింది. మున్సిపాలిటీవారు పట్టించుకోవడం లేదు. ఉమ్మడి కుటుంబాల్లో చాలా మందికి ఇళ్లులేవు. తాగునీటిలో పురుగులు వస్తున్నాయి, కలుషిత నీటివల్ల దురదలతో ఇబ్బంది పడుతున్నాం. ఇసుకలారీ 40వేలు పెట్టి కొనాల్సి వస్తోంది. ఇసుక అందుబాటులో లేకపోవడంతో పనుల్లేక ఇబ్బంది పడుతున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలి. యువనేత లోకేష్ స్పందిస్తూ రెండునెలల్లో ప్రజా ప్రభుత్వం వస్తుంది, అన్ని సమస్యలు పరిష్కరిస్తాం. పూర్తిస్థాయి డిఎస్సీ నోటిఫికేషన్ తోపాటు ప్రతిఏటా జాబ్ క్యాలండర్ ఇస్తాం. మెరుగైన ఇసుక పాలసీతో ఇసుకను అందుబాటులోకి తెచ్చి నిర్మాణ రంగానికి గత వైభవం కల్పిస్తాం. ఆర్థికంగా వెనుకబడినవారికి ఈబిసి రిజర్వేషన్లు అమలుచేస్తాం. ఇళ్లులేని వారందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం. మీ బిడ్డలా దీవించి 53,500 మెజారిటీతో నన్ను గెలిపించండి, సమస్యలన్నీ పరిష్కరించి మంగళగిరి ప్రజల రుణం తీర్చుకుంటానని లోకేష్ చెప్పారు.

యువనేతకు మహానాడు కాలనీవాసుల విన్నపాలు : తాడేపల్లి మహానాడు ప్రాంత వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. గంజాయి కారణంగా తమ బిడ్డల భవిష్యత్ నాశనమవుతోందని ఆవేదన చెందారు. పెన్షన్, రేషన్, అమ్మఒడి పథకాల్లో కోతలు విధిస్తున్నారని, పథకాలు తమకు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. తమ ప్రాంతంలో పాఠశాల, కాలేజీ, ఆసుపత్రి నిర్మించాలని కోరారు. యు-వనేత లోకేష్ స్పందిస్తూ ముఖ్యమంత్రి జగన్ ఇంటి పక్కనే గంజాయి విచ్చలవిడిగా లభిస్తోందని, ప్రజాప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లో గంజాయికి ఫుల్ స్టాప్ పెడతామన్నారు. ఇటీవల తాడేపల్లిలోని డోలాస్ నగర్ లో కూడా ఓ మహిళ తన ఇంట్లో మగవాళ్లందరూ గంజాయికి బానిసగా మారారని వాపోయింది. తాడేపల్లి కరకట్టపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో పాటు భూగర్భ డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. ఇళ్లులేని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం. ఎప్పటి నుండో ఇక్కడే నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు అందిస్తాం. సంక్షేమంలో కోతలు లేకుండా అర్హులందరికీ అందజేస్తాం. మంగళగిరిలో చేసిన మంచి పనులు చూసి ఓటేయాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు.

## అనంత రైతు జీవితం ఎండిపోతోంది

### ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్



అనంతపురం, సూర్య బ్యూరో ప్రతినిధి : జిల్లాకు నాయకులు వస్తున్నారు, పోతున్నారని, ఎండిన తోటలు, చెట్లు మీకు కనిపించలేదా? అని ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ ప్రశ్నించారు. ఆదివారం అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా ప్రజల బాధలు అర్థం చేసుకోవాలని, వర్షాలు లేక అనంత రైతు జీవితం ఎండిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిదేళ్లుగా రైతులు పంటలు వేసుకోలేని దుస్థితి ఏర్పడిందన్నారు. అనంతపురం జిల్లా గురించి నాయకులు మాట్లాడాలని కోరారు. అప్పరభద్ర ప్రాజెక్టు కట్టిన తరువాత జిల్లా ఎడారిగా మారిపోతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందని, యువతకు ఉద్యోగాలు, నీళ్లు లేవన్నారు. గుంతకల్లు రైల్వే జోన్, కడప ఉక్కు, ఏపీ రాజధాని గురించి చెప్పాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు.

## ఒంటరిగానే బీజేపీ 370 సీట్లు

### బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహ రావు



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఒంటరిగానే బీజేపీ 370 సీట్లకు పైగా సాధిస్తుందని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహ రావు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో ఎన్నికల్లో ధన ప్రవాహం పెరగడం మంచిది కాదు. దక్షిణాది ఎన్నికలో ధన ప్రభావం ఎక్కువగా ఉంది. కేంద్ర ఆర్థిక మంత్రి వ్యాఖ్యలు చూస్తే ఇదే విషయం అర్థం అవుతుంది. ఉత్తరాది ఎన్నికల్లో ఈ పరిస్థితి లేదు. డబ్బులు ఉన్న వారికి టికెట్ ఇవ్వడం అన్ని పార్టీల్లో ఉంది. ఇది రాజకీయ వేలంగా మారింది. ఎన్నికల్లో ధన ప్రభావం తగ్గాలి. ప్రజల్లో కూడా మార్పు రావాలి. నాకు టికెట్ రాలేదని చాలా మంది ఫోన్ చేసి బాధ పడ్డారు. నాకు వ్యక్తి గతం అంటూ ఏమీ ఉండదు. పార్టీ ఆదేశాల మేరకు పని చేస్తా. జీవీఎల్ ఫర్ వైజాగ్ అనేది నిరంతర ప్రక్రియ. విశాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తా. పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి తాము నియోజకవర్గం లో చేసే పనులను ముందే ప్రజలకు వివరించాలని జీవీఎల్ అన్నారు.

### విశాఖపట్నం దక్షిణ స్థానం జనసేన అభ్యర్థిగా

## వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్




గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల్లో విశాఖపట్నం దక్షిణ శాసనసభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా సిహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస యాదవ్ పేరును పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పర్యటిస్తున్న పవన్ కళ్యాణ్ ఆదివారం ఉదయం పార్టీ ముఖ్యులతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ క్రమంలో విశాఖ దక్షిణ స్థానం అభ్యర్థిగా వంశీకృష్ణ పేరును ఖరారు చేశారు. ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన స్థానాల్లో వారి ప్రచార కార్యక్రమాలు, కూటమిలో భాగంగా పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలు చర్చకు వచ్చాయి.

# కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, కావ్య

- కండువా కప్పి ఆహ్వానించిన సీఎం రేవంత్‌రెడ్డి
- పాల్గొన్న పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ
- ఇప్పటికే పార్టీలో చేరిన జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి
- త్వరలో పార్టీలో చేరనున్న రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు

హైదరాబాద్: భారాస ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఇటీవల కడియం కావ్యకు భారాస వరంగల్ లోక్‌సభ టికెట్ ఇచ్చింది. ఆ పార్టీ నుంచి పోటీ చేసే ఉద్దేశం లేదంటూ ఆమె నిరాకరించిన సంగతి తెలిసిందే. మరోవైపు జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఆమె తండ్రి, రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు కూడా త్వరలో పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.



లోక్‌సభ ఎన్నికలకు ముందు కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య కాంగ్రెస్‌లో చేరడం గులాబీ పార్టీకి పెద్ద షాకే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కడియం కీలక నేత. తెదేపా హయాంలో మంత్రిగా పనిచేశారు. తర్వాత భారాసలో చేరి ఆ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగానూ సేవలందించారు. కుమార్తెకు లోక్‌సభ టికెట్ ఇచ్చినా భారాసను వీడటం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. కొద్దిరోజులుగా వస్తున్న అవినీతి ఆరోపణలు, భూకబ్జాలు, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కాం తదితర అంశాలు భారాస ప్రతిష్ఠను దిగజార్చాయని పేర్కొంటూ లోక్‌సభ అభ్యర్థిత్వం నుంచి కావ్య తప్పుకొన్నారు. జిల్లాలోని నాయకుల మధ్య సమన్వయం, సహకారం లేకపోవడం, ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తుండటం పార్టీకి మరింత నష్టం చేసిందని.. ఈ పరిస్థితుల్లో తాను పోటీ నుంచి విరమించుకోవాలని నిర్ణయించుకున్నానని ఆమె కేసీఆర్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. అనంతరం కడియం శ్రీహరి, కావ్యను కాంగ్రెస్ ముఖ్యనేతలు ఆ పార్టీలోకి ఆహ్వానించడం.. నేడు చేరిపోవడం జరిగిపోయాయి. వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా కావ్య లేదా కడియం శ్రీహరిని నిలిపే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అలా జరగనిపక్షంలో కడియం శ్రీహరికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ఊహాగానాలూ వినిపిస్తున్నాయి.

## వైసీపీ నేతల మాటలు వింటే అంతే

### వలంటీర్లు వైసీపీ కార్యకర్తలుగా పనిచేస్తున్నారు

### ఏపీ టీడీపీ అచ్చెన్నాయుడు

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుర్మార్గమైన తప్పుడు ఆలోచనలతో తన తప్పులను ఇతరుల మీదకు రుద్దే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలంటూ టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎక్స్ ద్వారా పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్న వలంటీర్లు వైసీపీ కార్యకర్తలుగా పనిచేస్తున్నారని, దీంతో ఎన్నికల కమిషన్ వారితో సంక్షేమ పథకాలు అందించకుండా జాగ్రత్త పడిందని తెలిపారు. గతంలో పంచాయతీ అధికారుల ద్వారా ఎలాగైతే ఒకటో తేదీన పెన్షన్లు ఇచ్చేవారో ఇప్పుడు కూడా అందించమని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని తెలుగుదేశం పార్టీపై నెట్టేందుకు ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని, టీడీపీపై అభాండాలు వేయడం ప్రారంభించారని, టీడీపీ వల్లే పింఛను ఆగిపోయిందని ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వాలని జగన్ బృందం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు నిజం ఏంటంటే ప్రతినెలాఖరులో ప్రభుత్వం పెన్షనర్ల కోసం రూ. 2000 కోట్లు డబ్బులు రెడీ చేసి ఉంచుతుందని, ఈ నెల కూడా డబ్బులు రెడీ చేసినప్పటికీ, అందులో రూ. 1500 కోట్లను జగన్ మున్సిపల్ శాఖ పనులకు సంబంధించి తన



బంధువులకు బిల్లులు చెల్లించేశారని, ఖజానాలో డబ్బులు ఖాళీ చేసి తెలుగుదేశం పార్టీ అడ్డుకోవడం వల్లే పింఛన్లు ఇవ్వలేకపోతున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యాబట్టారు. కాబట్టి ప్రజలు ఇలాంటి పార్టీ నాయకుల మీద తిరగబడాలని పిలుపునిచ్చారు. వలంటీర్ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదని, వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే వేతనాలు పెంచుతామని, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చి ఆదాయం పెంచుకునేలా తయారుచేస్తామని చంద్రబాబు మాటిచ్చారని గుర్తు చేశారు. తాము అండగా ఉంటామని, తప్పుడు పనులు చేయొద్దని, అలా చేస్తే ఎన్నికల కమిషన్ కేసులు పెడుతుందని అన్నారు. వైసీపీ మాటలు వినొద్దని, జీవితాలు బాగు చేసుకోవాలని కోరారు. మీ బాగు కోరే ఈ విజ్ఞప్తి చేస్తున్నానని అచ్చెన్నాయుడు తెలిపారు.

### పాలిసెట్ ప్రవేశపరీక్షకు

## రాష్ట్ర వ్యాప్త ఉచిత శిక్షణ

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : పాలిటెక్నిక్ ప్రవేశాల పెంపు లక్ష్యంగా పాలిసెట్ 2024 ప్రవేశ పరీక్ష కోసం ఏప్రిల్ 1వ తేదీ నుండి విద్యార్థులకు సమగ్ర శిక్షణ అందించనున్నట్లు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు. 2023 - 2024 విద్యా సంవత్సరంలో పదవతరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులతో పాటు, సప్లిమెంటరీ పరీక్షలలో పదవతరగతి పాసైన వారికి సైతం ఉచిత శిక్షణకు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే అయా ప్రభుత్వ, ప్రవేటు పాలిటెక్నిక్ లలో ఉచిత శిక్షణ కోసం వేలాదిగా విద్యార్థులు నమోదు అయ్యారని, సోమవారం కూడా ఆసక్తి ఉన్నవారు అయా కళాశాలల ప్రిన్సిపల్స్ ను సంప్రదించవచ్చన్నారు. 87 ప్రభుత్వ పాలిటెక్నిక్స్, 182 ప్రైవేటు పాలిటెక్నిక్స్‌లలో ప్రారంభమయ్యే తరగతులు ఏప్రిల్ 25వ తేదీ వరకు నిర్వహిస్తామని నాగరాణి పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాలలో సిద్దం చేసిన ఉచిత పాలిసెట్ కోచింగ్ మెటీరియల్‌ను హాజరయ్యే ప్రతి ఒక్క విద్యార్థికి అందిస్తామన్నారు. ఉదయం 9 గంటల నుండి 1 గంట వరకు సాగే శిక్షణలో రెండు గంటల పాటు గణితం, ఒక గంట భౌతిక శాస్త్రం, మరో గంట రసాయన శాస్త్రం బోధిస్తారన్నారు. విద్యార్థులలో ప్రవేశ పరీక్ష పట్ల భయం పోగొట్టి వారిని ఉత్సాహపరిచే క్రమంలో ఏప్రిల్ 25వ తేదీన ప్రీ ఫైనల్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ను సైతం నిర్వహిస్తామని సాంకేతిక విద్యా శాఖ కమిషనర్, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణా సంస్థ ఛైర్మన్ చదలవాడ నాగరాణి వివరించారు.

